# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 గురువారం 20 మార్చి 2025

DIGITAL EDITION


## పాపులారిటీ కార్డుగా రేషన్ కార్డు



ప్రజా గొంతుక డెస్క్ మన దేశంలోని రేషన్ కార్డుల వ్యవస్థపై భారత సర్వోన్నత న్యాయస్థానం కీలక కామెంట్స్ చేసింది. రేషన్ కార్డు ఇప్పుడు పాపులారిటీ కార్డుగా మారిపోయిందని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం మండిపడింది.పేరుకు మాత్రమే రాష్ట్రాలు రేషన్ కార్డులను జారీ చేస్తున్నాయని, సబ్సిడీలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు అందడం లేదని బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. రాయితీతో పేదలకు నిత్యావసరాలను సప్లై చేస్తున్నామని రాష్ట్రాలు చెబుతున్నప్పటికీ, అవి అర్హులైన లబ్దిదారులకు అందడం లేదని పేర్కొంది. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలో వలస కార్మికులు ఎదుర్కొన్న ఇబ్బందులపై నమోదైన సుమోటో కేసును ఇవాళ(బుధవారం) విచారించే క్రమంలో సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కామెంట్స్ చేసింది.కరోనా టైంలో అనేక మంది వలస కార్మికులు రేషన్ కార్డులతో ప్రయోజనం పొందలేకపోయారని ఈసందర్భంగా న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తెలిపారు. ఇది నిజమైన సమస్య, పేదలు, అర్హులైన వారంతా రేషన్‌ను పొందేలా చర్యలు తీసుకోవాలని ధర్మాసనం అభిప్రాయపడింది. రేషన్ కార్డులతో అనర్హులే ఎక్కువగా బీపీఎల్ ప్రయోజనాలు పొందుతున్నారని పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల రేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు బెంచ్ వ్యాఖ్యానించింది.

## రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్..



ప్రజా గొంతుక డెస్క్ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది.ముఖ్యంగా ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులు చేయడంతో లక్షలాది పేద ప్రజలకు ఇది వరంగా మారనుంది. ఆరోగ్యశ్రీ పరిధిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అలాగే కొత్తగా 1,835 వైద్య చికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చింది. దీని ద్వారా 90 లక్షల పేద కుటుంబాలు ప్రయోజనం పొందనున్నాయి. మొత్తం ఆరోగ్యశ్రీ పథకం కోసం రూ. 1,143 కోట్లు కేటాయించడం ప్రభుత్వం వైద్య రంగంపై చూపిస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది.రాష్ట్రంలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. వైద్య రంగానికి మొత్తం రూ. 12,393 కోట్లు కేటాయించడం గమనార్హం. ఉచిత వైద్యం, వైద్య కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. మంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రగతికి 'తెలంగాణ రైజింగ్ 2050' ప్రణాళికను రూపొందించామని తెలిపారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, భవిష్యత్‌లో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్ ఎకానమీగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.విద్యా రంగంలోనూ ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకుంది. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక యంగ్ ఇండియా స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో ఐఐటీ-జేఈఈ, నీట్ కోచింగ్‌తో పాటు ఉచిత వసతులు కల్పించనుంది. గురుకులాల కోసం డైట్ ఛార్జీలు 40 శాతం, కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచుతున్నట్లు తెలిపింది. విద్యార్థులకు సాయంత్రం ఉచిత స్నాక్స్ పథకం ప్రవేశపెట్టనుంది. ముచ్చర్లలో యంగ్ ఇండియా టెక్నికల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించింది. పాఠశాలల్లో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు అమలు చేయడం ద్వారా విద్యుత్ వినియోగంలో సమర్థత పెంచే విధంగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని చెప్పుకొచ్చారు.

## ఎండిన వరి కట్టలతో
### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆందోళన..

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీకిఎండిన వరి కట్టలతోటిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వచ్చి, ఆందోళనకు దిగారు.



## బీఆర్ఎస్ మళ్లీ టీఆర్ఎస్‌గా మారుతుందా...

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) మళ్లీ టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్ర సమితి)గా మారుతుందా? అంటే అవును అంటున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఆవిర్భవించిన ఉద్యమ పార్టీగా టీఆర్ఎస్‌కు రెండుసార్లు తెలంగాణ ప్రజలు అధికారం కట్టబెట్టారు.కానీ, బీఆర్ఎస్‌గా పేరు మార్చిన తర్వాత తెలంగాణలో అధికారం కోల్పోవడం, రోజురోజుకూ పార్టీ గ్రాఫ్ పడిపోతున్న నేపథ్యంలో పేరు మార్పుపై అధిష్ఠానం కసరత్తు చేస్తుంది.2014లో అలాగే 2018లో కూడా రెండు సార్లు తెలంగాణాలో అధికారం దక్కించుకుంది టీఆర్ఎస్. అయితే 2018లో రెండోసారి అధికారం దక్కాక కేసీఆర్ ఆలోచనలు జాతీయ రాజకీయాల మీదకు మళ్ళాయి. దాంతో ఆయన టీఆర్ఎస్ ని కాస్తా బీఆర్ఎస్ గా మార్చారు. అంటే భారత రాష్ట్ర సమితి అన్న మాట. టీఆర్ఎస్‌ని 2022 డిసెంబర్ 9న బీఆర్ఎస్ గా మార్చారు. అప్పటి నుండి కష్టాలు ఎక్కువయ్యాయి. 2023 డిసెంబర్ లో జరిగిన తెలంగాణా శాసన సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ని ఓడించి కాంగ్రెస్ కి పట్టం కట్టారు. ఇక 2024 మేలో జరిగిన ఎంపీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ కి ఉన్న ఎనిమిది ఎంపీ సీట్లను కూడా పక్కన పెట్టి జీరో నంబర్ ఇచ్చేశారు.గత పదిహేను నెలలుగా ప్రతిపక్ష పాత్రలో బీఆర్ఎస్ చేయాల్సింది చేస్తున్నా రావాల్సిన మైలేజ్ రావడం లేదు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వద్దు టీఆర్ఎస్ ముద్దు అన్నది ఆ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన నుంచే మొదలైంది. ఈ ఏడాది ఏప్రిల్ 27న బీఆర్ఎస్ పాతికేళ్ళ ఉత్సవాలు జరుగుతున్నాయి. ఆ రోజు తెలంగాణ సెంటిమెంట్ ని తిరిగి పార్టీ పేరులోకి తెస్తూ టీఆర్ఎస్ గా మారుస్తారనే టాక్ నడుస్తుంది.




## తెలంగాణ బడ్జెట్ మొత్తం 'ఓం భూం బుష్'..

ప్రజా గొంతుక డెస్క్ అబద్దాల్లో.. అంకెల్లో.. అప్పుల్లో.. దోపిడీలో గత ప్రభుత్వాన్ని కాంగ్రెస్ మించిపోయింది. 6 గ్యారంటీలపై ఆశలు వదులుకునేలా బడ్జెట్ తీరు ఉంది' అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.కేటాయింపులకు.. ఆచరణకు పొంతనే లేని బడ్జెట్. మేనిఫెస్టోలోని 10 శాతం హామీలను కూడా అమలు చేయలేని అసమర్థ సర్కారని తేలిపోయింది. విద్య, వైద్య రంగాల కేటాయింపులు దారుణం' అని విమర్శలు చేశారు.అసెంబ్లీ సమావేశాల్లో మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. 'అభయ హస్తం కాదు మహిళల పాలిట శూన్య హస్తమని బడ్జెట్ నిరూపించింది. 2 లక్షల ఉద్యోగాల భర్తీ, రూ.4 వేల నిరుద్యోగ భృతి ఊసేలేదు. వృద్ధుల పెన్షన్ పెంపును బడ్జెట్ గాలికొదిలేసింది' అని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తును చిదిమే బడ్జెట్ ఇది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రైతుకిచ్చిన హామీలన్నీ హుష్ కాకి అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు.



## 50 ఏళ్లకే పింఛన్..

ప్రజా గొంతుక డెస్క్ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాలపై దృష్టి పెట్టింది. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది సమీపిస్తున్న నేపథ్యంలో కీలక నిర్ణయాలు దిశగా అడుగులు వేస్తోంది.అందులో భాగంగా 50 ఏళ్లకే పింఛన్ అంశాన్ని పరిశీలిస్తోంది. ఈ విషయాన్ని మంత్రి స్వయంగా శాసనమండలిలో ప్రకటించారు. 50 ఏళ్లకే పెన్షన్ హామీ, పింఛన్ల తొలగింపు వంటి అంశాలపై శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రశ్నించారు. దీనిపై స్పందించారు మంత్రి కొండపల్లి శ్రీనివాస్. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం అన్న హామీని అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రూపాయల పింఛన్ మొత్తాన్ని పెంచేందుకు ఐదు సంవత్సరాల సమయం తీసుకుందని.. తాము మాత్రం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం అనర్హుల పెన్షన్ల ఏరివేత కార్యక్రమం కొనసాగుతోందని స్పష్టతనిచ్చారు.



## బడ్జెట్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పెద్దపీట!

ప్రజా గొంతుక డెస్క్ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం మూడు లక్షల పది కోట్ల రూపాయల అంచనా తో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం పొందింది.తర్వాత తెలంగాణ అసెంబ్లీకి వెళ్లి అక్కడ బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈసారి బడ్జెట్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి పెద్దపీట వేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పెద్ద ఎత్తున కృషి చేస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఇల్లు లేని నిరుపేదల నుండి దరఖాస్తులు స్వీకరించి ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులను సర్వే చేసి ఇళ్ళ నిర్మాణం మొదలుపెట్టింది.



# చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలోఫ్యాన్లు అందజేత.

## భవిష్యత్తులో మరిన్ని సేవలు ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంత సాయి చంద్ర గౌడ్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 19, కొండమల్లేపల్లి.



చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని బిసి బాలికల గురుకుల పాఠశాలకు మంగళవారం ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు సాయి చంద్ర గౌడ్ చేతుల మీదుగా ఫ్యాన్లు అందజేశారు. ఈ సందర్భంగా సాయిచంద్ర గౌడ్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని విద్యార్థినిల సౌకర్యార్థం నాలుగు ఫ్యాన్లు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పదవ తరగతి విద్యార్థినిలు జరగబోయే పరీక్షల్లో మంచి ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణతను సాధించ్ఞాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. తమ వంతు సహకారంగా పాఠశాలలో ఫ్యాన్లు అందజేసిన సాయి చంద్ర గౌడ్ కు పాఠశాల ప్రిన్సిపల్ మల్లేశ్వరి శాలువా, బొకే అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పున్న మల్లేశ్వరి, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు కొమ్మినేని ఆంజనేయులు, గిరి, సైదులు తో పాటు ఉపాధ్యాయినిలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# భౌతిక కాయానికి పూలమాల

## వేసి,నివాళులు అర్పించిన...

### జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులుబాసు హనుమంతు నాయుడు,






గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గం గట్టు మండలం చాగదోనిగ్రామానికి చెందిన పూజారి లక్ష్మణ స్వామి అనారోగ్యంతో బాధపడుతూ... మృతిచెందాడు వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి,ఆయనభౌతికకాయానికిపూలమాలలు వేసి, నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట,నూర్ పాషా,రాజు నాయుడు,బాబు,నాగరాజు,రంగ స్వామి,మన్సూర్అలి,వీరేష్,నల్లగట్టు రాముడు, మరియుతదితరులు ఉన్నారు.




# ఫేర్వెల్ డే జడ్.పి.హెచ్.ఎస్ విఠలా పురం.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల్ పరిధిలోని విఠలాపురం గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నేడు ఎస్ఎస్సి విద్యార్థులకు జూనియర్ అయినా 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఫేర్వెల్ డే ఎస్ఎస్సి విద్యార్థులకు జూనియర్ అయినా 9వ తరగతి విద్యార్థులలకు ఫేర్వెల్ డే ఇవ్వడం జరిగింది. తదుపరి స్కూల్ హెడ్ మాస్టర్ రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ.. మీరు పరీక్షలు అందరూ బాగా రాయాలని మనసు పూర్తిగా కోరుకుంటున్న అన్నారు. ప్రతి విద్యార్థి కూడా పరీక్షలు బాగా రాసి మన ఊరికి మన బడికి మనమన తల్లిదండ్రులకు ఉపాధ్యాయుల కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అలాగే మంచి పాయింట్లతో మీరు ఫలితాలు సాధించి పాస్ కావాలని కోరుకుంటూ.. నేడు హాల్ టికెట్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్రాజేంద్రకుమార్, అధ్యాపకులు ఏకాంత్,ప్రవీణ్ కుమార్, జగన్నాథ్,రంగస్వామి,లక్ష్మిరెడ్డి లు ఉన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ప్రజా గొంతుక/ కేసముద్రం/ మార్చి/ 19

కేసముద్రం మండలం పెనుగొండ జడ్పీ హైస్కూల్లో బుధవారం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ రూ.5వేలతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్ల, పరీక్షా సామాగ్రిని పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ కాలేరు యాదగిరి అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు అందించే సహకారాన్ని పదో తరగతి విద్యార్థులు అందిపుచ్చుకొని ఉన్నత ఫలితాలను సాధించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు చేయూతనందించడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి లో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు రూ.10వేలు ఇవ్వనున్నట్లు లయన్స్ క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం లయన్స్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.చంద్రశేఖర్, పాస్ట్ జెడ్పీ యర్నం శ్రీరాములు, క్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, సభ్యులు చింతా కరుణాకర్, మారం సమ్మిరెడ్డి, ఇన్ చార్జ్ హెచ్ఎం అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేవంత్ కు బీసీ సమాజం రుణపడి ఉంటుందిబీసీ

## రిజర్వేషన్లు పెంచడంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు.

ప్రజా గొంతుక ప్రతినిధి న క్కల శ్రీనివాస్ రావు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బయ్యారం క్రాస్ రోడ్లో ఘనంగా సంబరాలు పినపాక 19.03.25విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం కోట కేటాయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం బయ్యారం క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య, పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల కార్యకర్తలతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశ చరిత్రలోనే ఎక్కడ లేనివిధంగా బీసీలకు 42% రిజర్వేషన్లు పెంపుదల చేసిన కాంగ్రెస్ పార్టీకి బీసీ సమాజం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని, బీసీలకు ఆత్మగౌరవ ప్రతీకను అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ బీసీలను పావులుగా వాడుకున్నదే తప్ప, బీసీల సంక్షేమానికి అభివృద్ధికి ఏమాత్రం బాటలు వేయలేదని విమర్శించారు. వచ్చే పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అధిక శాతం ప్రజలను చేకూరుతుందని , తద్వారా బీసీ సాధికార సాధిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాసం పథకాలతో దేశం మొత్తాన్ని తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన సాగించారని కొనియాడారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీకి రెండు కళ్లలాంటివని, మరో పాతికెళ్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీయే పరిపాలన కొనసాగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ

## బిల్లులను అసెంబ్లీలో ఏకగ్రీవ ఆమోదం తెలిపిన సందర్భంగా...

### గట్టు మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం,



గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని బిసి రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం తెలుపుతూ... అసెంబ్లీ సమావేశంలో క్యాబినెట్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గద్వాలనియోజకవర్గం గట్టు మండల కేంద్రంలోని సర్కిల్ నందు జెడ్పి మాజి చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్రంలోని బిసి,ఎస్సీ బిల్లులకు ఆమోదం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ.. గట్టు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల అధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి పాలాభిషేకం నిర్వహించారు.. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో శతాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న బిసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ఆమోదం తెలిపి రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రెండు బిల్లులను అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు రాష్ట్ర ప్రభుత్వం పంపించే బిల్లును కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో బిసీ రిజర్వేషన్ బిల్లును,ఎస్సీ వర్గీకరణ ఆమోదం చేయాలని కాంగ్రెస్ పార్టీనాయకులు కోరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహబూబ్ పాషా, ఎస్. కృష్ణ , వెంకట్ స్వామి గౌడ్, బాలకృష్ణ, బజారి, వసంత్, హుస్సేన్, నల్లరెడ్డి, రఫీ, హనుమంతు,నరసింహులు,తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ పాలనలో చారిత్రిక బిల్లులకు అమోదం

## ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న రేవంత్ సర్కారు

(ప్రజా గొంతుక ప్రతినిధి)మేడిపల్లి మండలం

19 మార్చి 2025బోడుప్పల్ మున్సిపల్ న్యూస్ టుడే బీ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహ రెడ్డి అధ్వర్యంలో బీసీ బిల్లు,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకంచేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్దత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్దత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి మిగతా రాష్ట్రాలకు ఒక గొప్ప దిక్సూచిని ఇచ్చారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికిప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్న అన్నారు,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, విశ్వం గుప్త బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దానగల్ల యాదగిరి,గొపు రాములు, బోడుప్పల్ మాజీ కార్పొరేటర్లు , కంటెస్టెడ్ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



# నూతనంగా నియమితులైన

## అధ్యాపకులకు ఘనంగా సన్మానం.

గద్వాల్ జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ కు నూతనంగా నియమితులైన అధ్యాపకులను ఆహ్వానించి వారికి సన్మానం చేసి గ్రీన్ పెన్ను బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మాట్లాడుతూ.. ఈ కళాశాల పేద విద్యార్థుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం ఏర్పాటు చేసినందువల్ల వెనుకబడిన మన మండలం,జిల్లాలోని విద్యార్థులను సర్వతో ముఖాభివృద్ధి చేయడానికి అందరూ కంకణ బద్ధులై పని చేయాలని సూచిస్తూ..రాబోయే సంవత్సరంలో విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య పెంచడానికి ఉత్తీర్ణత పెంచడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులురామాంజనేయులుగౌడ్,గోవర్ధశెట్టి,నరసింహులు,భాగ్యలక్ష్మిఅధ్యాపకేతరసిబ్బంది అభినందనలు తెలియజేశారు . కొత్త జూనియర్ లెక్చరర్ మాధురి గణితం , రాఘవేందర్ ఎకనామిక్స్, సుధాకర్ బాటని లీలావతి జువాలజీ, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలని దేవరకొండ తహసీల్దార్ గారికి వినతి పత్రాన్ని అందించిన మాజీ సర్పంచ్ నేనావత్ శ్రీను నాయక్.



ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 19, కొండమల్లేపల్లి.

దేవరకొండ మండలంలో ఇటీవల మర్రిచెట్టు తండా గ్రామంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని బాణావత్ పాండు అనే రైతు యొక్క గడ్డివాము, పైపులు తదితర వ్యవసాయ సామాగ్రి పూర్తిగా కాలిపోయినందున నిరుపేద కుటుంబానికి చెందిన రైతును ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని ఈరోజు రైతులతో కలిసి దేవరకొండ తాసిల్దార్ గారికి వినతి పత్రాన్ని అందించారు వారి వెంట రైతులు పాండు, బాలు, శత్రు తదితరులు ఉన్నారు.



## మంత్రి కొండా సురేఖకు కృతజ్ఞతలు

### 25వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ కార్పొరేటర్ కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీమ్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

వరంగల్ తూర్పు నియోజకవర్గం లో మండి బజార్ లో ముస్లిం సోదర,సోదరీమణులుకు రంజాన్ మాసం లో ఇబ్బంది కలగకుండా విద్యుత్ దీపాలు,హైమాక్స్ లైట్లను ఏర్పాటు చెయ్యాలని మంత్రి కొండా సురేఖ కు కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీం విన్నపం చేసిన వెంటనే మంత్రి కొండా సురేఖ స్పందించి మున్సిపల్ కమీషనర్ కి మరియు విద్యుత్ శాఖ వారికీ ఆదేశాలు జారీ చేశారు.వెను వెంటనే విద్యుత్ అధికారులు సిబ్బందిని పంపించి లైట్లను ఏర్పాటు చేశారు.ముస్లిం సోదర,సోదరీమణుల తరపున మంత్రి కొండా సురేఖకి హృదయ పూర్వక ధన్యవాదములు తెలియజేసిన కొండా దంపతుల వీరాభిమాని సయ్యద్ వసీమ్.

# వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తుల సౌకర్యార్థం.

# రాజ గోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్ళు ఏర్పాటు కలెక్టర్

## ఏడుపాయల వనదుర్గమాత అమ్మవారి దేవాలయపరిసర ప్రాంతాలను పరిశీలించిన జిల్లా రాహుల్‌రాజ్

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 20)

వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంగా రాజగోపురం నుండి గుడి వరకు చలువ పందిళ్లు, ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని,కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారి ఆలయ ప్రాంగణాన్ని కలెక్టర్ సంబంధిత తాసిల్దార్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి భక్తులు దర్శనానికి ఏ రోజు ఎంత మంది వస్తున్నారు, మంగళ, శుక్ర, ఆదివారం భక్తుల రద్దీ, సౌకర్యాల గురించి కలెక్టర్ ఆలయ నిర్వాహకులు, తాసిల్దార్స్ ను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి కాలంలో భక్తులకు ఎండ నుండి ఉపశమనం కలిగించడం కొరకు త్రాగునీరు .చలువ పందిళ్లు నిర్మాణం ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు ఉపయోగాలకు తీసుకురావాలని, త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సౌకర్యాలపై దృష్టి సారించాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పాపన్నపేట తహసీల్దార్ సతీష్, ఆలయ ప్రధాన పూజారి శంకర్ తదితరులు పాల్గొన్నారు





## రాజీవ్ యువ వికాసం పథకం నిరుద్యోగయువతి యువకులు లకువరం

### స్వయం ఉపాధి కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ధ్యేయం

### హాఫిజ్ మొల్సాబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి మార్చి 19 )



నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలు రాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది, దీని ద్వారా %ంఎ, ర్%, బీసీ, మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5లక్షల నిరుద్యోగ యువతి, యువకులకు 3నుండి 4లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది, స్వయం ఉపాధి అవకాశాలు, మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సరించిదని హాఫిజ్ మొల్సాబ్ తెలిపారు, దీని వల్ల నియోజకవర్గం లొ 4వేల నుండి 5వేల నిరుద్యోగులకు లబ్ది చేకూరానుందని ఆయన అన్నారు, కావున మెదక్ జిల్లా లోని యువతి, యువకులు అందరు దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. ఈ పథకం ప్రవేశ పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి హాఫిజ్ మొల్సాబ్ ధన్యవాదములు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ జాతిపిత మందకృష్ణ మాదిగ కు

## పాలాభిషేకం మారుపాకగోపాల్ ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్లశ్రీకాంత్ జాంభవ్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 19, కొండమల్లేపల్లి.

దేవరకొండ నియోజకవర్గం లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ విజయోత్సవ సందర్భంగా పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగా గారికి పాలతో పాలాభిషేకం చేయడం జరిగింది, అనంతరం స్వీట్స్ తింటూ ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మారుపాక గోపాల్, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందనిడా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని,అమరులకు జోహార్లు తెలిపారు.ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు, సంఘాలకు కృతజ్ఞతలు త%శ్రీ%ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు శాసనసభ, మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం పట్లఎస్సీల్లో ఉపకులాల్ని మూడుగ్రూపులుగా విభజించి. 15 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుకల్పించిన ఆబిల్లుకు రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించిన న్యాయమైందని. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నియోజవర్గ ప్రధాన కార్యదర్శి పల్లె అనిల్, మండల అధ్యక్షుడు రోహిత్, సైదులు, నాగేష్, సంతోష్, నరేష్ కుమార్, రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో రాగి జావా వితరణ....

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల పట్టణం వేద నగర్ లో ఉన్న శ్రీ సరస్వతీ శిశు మందిర్ నందు గత మూడు సంవత్సరముల నుండి రాగి జావా విద్యార్థులకుఇవ్వడంజరుగుతుందని, వేసవి కాలంలో ఎండ తీవ్రత వల్ల పిల్లలకు ఎలాంటి వడదెబ్బ తగలకుండా ముందు జాగ్రత్తగా మధ్యాహ్నం వారికి ఒక్క గ్లాస్ రాగి జావా ఇవ్వడం జరుగుతుందని, మార్చి 15 నుండి ఏప్రిల్



23 వరకు విద్యార్థి , విద్యార్థినులకు ప్రతిరోజు రాగిజావ ఇస్తున్నామని, దాతలు రామకృష్ణ మఠం, మరియు గురుదత్త, పాఠశాల కమిటీ వారి సహాయసహకారాలతోవిద్యార్థినులకు మరియు విద్యార్థులకు మా పాఠశాలలో ఉన్న అందరికీ రాగిజావ ఇస్తున్నామని పాఠశాల హెడ్మాస్టర్ జయశ్రీ తెలిపారు.

ప్రజా గొంతుక
గురువారం 20 మార్చి 2025

# రాజీవ్ యువ వికాస్ పేరుతో పాత ట్రైకర్ రుణాలను తొలగించవద్దు

## పాతట్రైకర్ రుణాలు ఎత్తివేస్తే త్రివా పరిమళాలుఉంటాయి సేవాలాల్ సేన జిల్లాఅధ్యక్షులు గుగులోత్ బద్రనాయక్

## రాష్ట్ర విద్యార్థి విభాగం నాయకులు అంగోత్ నగేష్

ప్రజా గొంతుక మార్చి 19 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి



రాజీవ్ యువ వికాస్ పేరుతో నూతన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా ప్రారంభించి,గత బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో లక్షల మంది ప్రజలు రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు.2019 -20 ఆర్థిక సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్కొక్క కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించడం జరిగిందని.కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30000 మంది దాకా లబ్ధిదారులుగా గుర్తించి శాంక్షన్ లిస్టు తో పాటు 219 కోట్లు రూపాయలను చెక్కు రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపించింది అని వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఇస్తామన్న హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వంలో ట్రైకార్ తో పాటు ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఈ రాజు వివా వికాస్ లో దరఖాస్తు చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉందని,గత ప్రభుత్వం లో రుణాలు మంజూరైన లబ్ధిదారులకు ఇప్పుడు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని,వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి తీవ్ర ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది అని ఎందుకంటే రుణం తీసుకోకపోయినా శాంక్షన్ అయినట్టు ఒకసారి ఆన్లైన్లో దరఖాస్తులు ఎక్కిన తర్వాత తిరిగి ఆన్లైన్లో దరఖాస్తు తీసుకోదు రిజెక్ట్ అవుతుంది అని దీనితో లక్షలమంది యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారే అవకాశం ఉంది అని.ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాస్ పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించి మార్చి 17 నుండి ఏప్రిల్ 4 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని హడావుడి ప్రారంభించింది,దీనికి 6000 కోట్లతో బడ్జెట్ కేటాయిస్తున్నట్టు తెలిపింది గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో అమలు అవుతున్న విధి విధానాలను రాజీవ్ యువ వికాసం చేర్పించి గతంలో యూనిట్ కాస్ట్ పది లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా.ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాన్ని కల్పించడం అన్యాయం అని రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి,ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణమే విడుదల చేయాలి అని.చెక్కు రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలి రాజీవ్ యువ వికాస్ పేరుతో ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ మరో నెల రోజులు పొడిగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీతకుపాలాభిషేకం.

## అమరుల త్యాగ ఫలితమే ఏబిసిడి వర్గీకరణ అంతిమఫలం,

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి19( ప్రజా గొంతుక):




గద్వాల జిల్లా కె. టి.దొడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎఫ్ నాయకులు ఘనంగా పాలాభిషేకం చేశారు. అలాగే కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొని మొక్కవోని దీక్షతో వెనుకడుగు వేయకుండా విజయాన్ని సాధించిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కు కృతజ్ఞతలు తెలియజేస్తూ...మంగళవారం అసెంబ్లీ లో జరిగిన సమావేశాలలో ఏబిసిడి వర్గీకరణ పై ప్రభుత్వం స్పష్టంగా మద్దతు తెలుపుతూ.. ఆమోదం చేసిన శు భ సందర్భంగాముందుగాఉద్యమంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులను స్మరించుకొని మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 ఏళ్ల సుదీర్ఘ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో అమరులైన అమరవీరుల త్యాగ ఫలితమే ఏబిసి వర్గీకరణ ఫలితం అని అన్నారు. ఉద్యమంలో కుట్రలు కుతంత్రాలనుతిప్పుకొడుతూమొక్కవోని నిండు ధైర్య సాహసంతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ముందుకు నడిపి, దేశస్థాయిలో ఆదర్శవంతం అయ్యేవిధంగా వర్గీకరణ ఫలితాలు సాధించి పెట్టిన మందకృష్ణ మాదిగ అన్న కు కృతజ్ఞతలు ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కే. టి. దొడ్డి మండల ఇంచార్జిగువ్వలదిన్నెజంబయ్య,మసీదు తాయప్ప,కే.నర్సింలు, నందిన్నె అధ్యక్షులు నర్సింలు,సి.నర్సింలు,గోకరప్ప, పెద్ద వీరేష్, చిన్న వీరేష్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏకసభ్య కమీషన్కాదుఏకపక్షకమీషన్! పిల్లిసుధాకర్

రాష్ట్ర అద్యక్షులు జాతీయ మాలమహానాడు ఉప్పల్ నియోజకవర్గం 19 ఫిబ్రవరి 2025 ఉప్పల్ న్యూస్ టుడే(ప్రజా గొంతుక ప్రతినిధి)



బీహైదరాబాద్ ఉప్పల్ రింగ్ రోడ్ లో అంబేద్కర్ విగ్రహం పూలమాల వేసి అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల జెండా తో నిరసన తెలిపిన మాలమహానాడు సభ్యులు జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ మాట్లాడుతూమనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణబిల్లు తెరమీదికి తీసుకొచ్చారు.వర్గీకరణ ను మొదట బీజేపీ రాష్ట్రాలలో చేయాలని అడిగే దమ్ము లేదు గానీ తెలంగాణ లో చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును సవాల్ చేస్తూ కోర్ట్ ఆశ్రయిస్తాం.జ% వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్ ఎస్సీ వర్గీకరణ అనేది కేవలం మాదిగ, మాదిగ ఉపకులాల కు ఏకపక్షమైన రిపోర్ట్ ఉంది అన్నారు.శాస్త్రీయత లేని బిల్లు అది నిజంగా శాస్త్రీయత ఉంటేకమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు?వర్గీకరణ చేయడం, మాలల్ని అణిచివేయడమే లక్ష్యంగా పాలకులు, పార్టీలు అన్ని ఒకటయ్యాయిమాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం, ప్రతిపక్షం, అన్ని పక్షాలు ఒకటయ్యాయిమాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి కనీస సూచనలు చేయ పోగా ప్రభుత్వానికి తలొగ్గారు.మాలమహానాడు ఉద్యమాన్ని నీరుగార్చిన పాలకులు మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలిత్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాంఈకార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి దార సత్యం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాయకోటి రవికాంత్, రాష్ట్ర కార్యదర్శి రెడ్డిమళ్ళ కృష్ణ, నాయకులు శంకర్ బాబు,మహేష్, నరేష్, పడిగం ఆంజనేయులు,అల్లిబిల్లి మహేందర్ పడగం .రామ్ నర్సయ్య, దేవుళ్ళ పురుషోత్తం, పొడిశెట్టి కృష్ణ, మంచినీళ్ళ శ్రీనివాస్, కొంద్ర రాములు,కొంగర రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# .రాష్ట్ర బడ్జెట్లో బిసిలకు అన్యాయం సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):



తెలంగాణ అసెంబ్లీలో ఆర్థికశాఖ మంత్రి బట్టి విక్రమార్క 3,04,965 కోట్లతో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో బిసిలకు కేటాయింపుల్లో తీవ్ర అన్యాయం జరిగింది అన్నారు. కొన్ని రంగాలకు సరైన కేటాయింపులు జరిగిన, ఎస్సీ, ఎస్టీ ల కన్న అధికంగా జనాభా ఉన్న బిసిలకు కేవలం 11వేల కోట్లు ఇవ్వడం ఇది తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా ఉంది అన్నారు . రాష్ట్రంలో ఇంకా మిగిలి ఉన్న రైతు రుణమాఫీ 2లక్షల పైనున్నమాఫీకిబడ్జెట్లోఉసేలేదు.యూత్ పాలసి నిరుద్యోగ భృతికై బడ్జెట్లో కేటాయింపులు లేవు , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాల పెంపుకు నిధులు కేటాయింపులు లేవు.గట్టు ఎత్తిపోతల పథకానికి నిధులుకేటాయించలేదు ,ర్యాలంపాడు ప్రాజెక్టు మరమ్మతులకు నిధుల ప్రస్తావన లేదు, ప్రభుత్వం ఎంత జాగ్రత్తలు తీసుకొని బడ్జెట్ ప్రవేశ పెట్టినా కొన్ని రంగాలకు సరైన న్యాయం చేయలేకపోయారుఅని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు అన్నారు.

# అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు ప్రపంచ మానవాళి కి ఆందోళన కలిగిస్తోంది

యంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ బిసి,ఎస్సీ, రిజర్వేషన్ బిల్లు లను స్వాగతించిన యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి సూర్యాపేట లో ప్రారంభమైన ఎంసిపిఐ యు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ప్రజా గొంతుక న్యూస్,(మార్చి19) సూర్యాపేట:




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్యలు ప్రపంచ మానవాళిని ఆందోళనకు కల్గిస్తుందని ఎం సిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్ తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్ లో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు కామ్రేడ్ యస్, కె, నజీర్ అధ్యక్షతన ప్రారంభం అయ్యాయి. ముందు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ గోనె కుమారస్వామి పార్టీ జెండా ను ఆవిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలు రోజుకో తీరు మారుతున్నాయి అని దీనికి ప్రధాన కారణం అమెరికా లో ఈ మధ్య అదికారంలోకి వచ్చిన ట్రంప్ అనుసరిస్తున్న దుందుడుకు విదానాలు ప్రపంచానికి అత్యంత ప్రమాదకరమన్నారు.కార్పోరేట్ శక్తుల దోపిడీ కి అనుకూలంగా, సామ్రాజ్య వాద యుద్దోన్మాద శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తీరు దారుణమన్నారు. అమెరికా దేశం లో రోజుకు రోజు పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, నిరుద్యోగ సమస్య ప్రపంచ పెద్దన్న గా వ్యవహరిస్తున్న అమెరికా ఆదిపత్యం క్షీణించ కుండా ఈ మధ్య ట్రంప్ ప్రపంచ దేశాల పై విధిస్తున్న ఆంక్షలు, షరతులు స్పష్టం చేస్తున్నాయి అన్నారు.ఒక వైపు యుద్దం విరమణకు ప్రయత్నం చేస్తున్నాను అంటూ నిన్నటి కి నిన్న హమాస్ పై ఇజ్రాయెల్ ద్వారా సాగించిన మెరుపు దాడులు క్షీణిస్తున్న పరిణామాలు తేటతెల్లం చేస్తున్నాయి అని అన్నారు. సామ్రాజ్య వాదం మొత్తం అంతా యుద్దాల బయం అని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. మరోవైపు పెట్టుబడి దారీ వ్యవస్థ శాశ్వతం కాదు అని శ్రీ లంక పరిణామం తెలుపుతున్నది అని, శ్రీ లంకలో వామపక్ష ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని ఈ పరిణామం గమనిస్తే దోపిడీ అసమానతలతో కార్పోరేట్ సంపన్న వర్గాల బారిన ప్రజలు ఎక్కువ కాలం మన జాలరని తిరుగు బాటు తథ్యం అని అన్నారు. యంసిపిఐ (యు) కార్యకర్తలు పోరాటాలకు ప్రధాన ప్రాధాన్యం ఇవ్వాలని దీనికి ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు.యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బిసి రిజర్వేషన్, యస్ సి వర్గీకరణ బిల్లులను యంసిపిఐ(యు) స్వాగతం పలుకుతుంది అని, అయితే ఇంకా లొసుగులు ఉన్నాయని ఆ లొసుగులను ఆసరా చేసుకుని రిజర్వేషన్ లు ఎగిరి పోకుండా చట్ట బద్దత కనిపించాలని ఆ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనగణన లో కులగణన జరిపే విదంగా అన్ని పార్టీ లను కలుపుకోని రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, ఎన్ రెడ్డి హంసా రెడ్డి,మంద రవి, కుంభం సుకన్య, రాష్ట్ర నాయకులు నర్ర ప్రతాప్, తుడుం అనిల్ కుమార్, గడ్డం నాగార్జున,కంచ వెంకన్న, మాస్ సావిత్రి, పోతుగంటి కాశీ, సూర్యాపేట జిల్లా నాయకులు,ఏపూరి సోమన్న నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

వలిగొండ మార్చ్ 19 ప్రజా గొంతుక ప్రతినిధి.

మండల కేంద్రంలోని హెల్త్ సెంటర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు వైద్య సిబ్బందిమానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారుమానస సీనియర్ అసిస్టెంట్ కి కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేశారుఅదేవిధంగాజగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారుజగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారుడాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారుసమయ పాలన పాటించని సిబ్బందిపై. చర్యలు తప్పవని హెచ్చరించారుశానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారుఓపి ని తనికీ చేశారుఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# మాటలు బారెడు చేతలు చారెడు

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెపుతారు

రాష్ట్ర బడ్జెట్ పై యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి19) సూర్యాపేట:



రాష్ట్ర శాసనసభలో రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆర్భాటంగా శాసనసభ లో నేడు ఆర్భాటంగా మూడు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల అరువై ఐదు కోట్ల రూపాయల తో బడ్జెట్ ప్రవేశపెట్టిన తీరు, వివిధ వర్గాలకు కెటాయించిన నిదులు మాటలు బారెడు - చేతలు చారెడు మాదిరిగా ఉన్నాయి అని ఈ బడ్జెట్ గత బి ఆర్ యస్ అంకెల గారడీ బడ్జెట్ గా ఉంది అని పాత సీసాలో కొత్త సారాయి లాగా ఉందని దీనితో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు పాలక కాంగ్రెస్ పార్టీని చిత్తు గా ఓడిస్తారు అని అందుకు తగిన మూల్యం చెల్లించటానికి కాంగ్రెస్ పాలకులు సిద్దంగా ఉండాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి హెచ్చరించారు.యంసిపిఐ ( యు) రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు సూర్యా పేట లో జరుగుతున్న సందర్భంగా సూర్యాపేట విచ్చేసి బడ్జెట్ పై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉదాహరణకు జనాభా లో 50'/, ఉన్న మహిళా, శిశు సంక్షేమానికి కేవలం రూపాయలు 2,862 కోట్లు, ఈ మధ్య రాష్ట్ర ప్రభుత్వం చేసిన జనకుల గణనలో నూటికి 56'/, ఉన్న బిసి ల అభివృద్ధి సంక్షేమానికి రూపాయలు 11, 405 కోట్లు ఏ మూలకు సరి పోతాయి అని నిన్న అసెంబ్లీలో 42'/, బిసి రిజర్వేషన్ కు ఈ నిదులు ఎలా సరి పోతాయి అని ఇది ఏ మాత్రం ప్రజా పాలన కాదు అని స్పష్టం అవుతోంది అని అన్నారు.షెడ్యూల్డ్ కులాల కు, షెడ్యూల్ తెగలకు కలిపి చూస్తే రూపాయలు 57, 401 కోట్లు కెటాయించి వాటిని ఎలా ఖర్చు పెడుతారో చెప్పలేదు అని కాగితాల మీద కెటాయింపు తప్ప మరేమీ కాదు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో యువజన రంగానికి నిదులు కెటాయింపు లేదని అందులో పారిశ్రామిక రంగానికి రూపాయలు 3, 527 కోట్లు ఇచ్చారు అని వీటితో పరిశ్రమలు స్థాపన ఎలా ఉద్యోగం కల్పన ఎలా సాధ్యం అని క్రీడారంగం నకు కేవలం రూపాయలు 465 కోట్లు ఎలా నైపుణ్యం పెరుగుతుంది అని ప్రోత్సాహం ఎలా సాధ్యం అని అన్నారు. ఆరోగ్య శ్రీ బకాయి లే నేడు కెటాయించిన బడ్జెట్ రూపాయలు 12,393 కోట్లు అయితే మరి రానున్న సంవత్సరం వైద్య రంగం ఎలా ముందుకు పోతుంది అని ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్ష గా మారుతొంది అని అన్నారు. విద్యా రంగానికి బడ్జెట్ లో 20'/, నిదులు కెటాయించక కుండా కేవలం రూపాయలు 23,108 కోట్లు కెటాయించటం వలన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయి లు, మండలానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, గురుకుల విద్యాలయాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాల ల అభివృద్ధి కి ఈ బడ్జెట్ ఏ మాత్రం సరిపోతుంది అని ప్రశ్నించారు.మొత్తం గా విద్య, వైద్య కార్పోరేట్ శక్తులకు ఉపయోగ పడుతుంది అని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ ల పేరుతో ఇచ్చిన హామీల అమలు కు ఈ బడ్జెట్ కెటాయింపు లో పైస కెటాయింపు లేక పోవడం తన ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాలను తుంగలో తొక్కి కప్పదాటు చర్యలకు దిగుతున్న తీరు ప్రజలు సహించరు అని యంసిపిఐ(యు) హెచ్చరిస్తుంది. బడ్జెట్ లో బిసి లకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు, విద్య, వైద్య, ఆరు గ్యారంటీ ల అమలు కు బడ్జెట్ ను సవరించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి డిమాండ్ చేశారు.

## ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను ద్విచక్ర వాహనంపై వెళ్లి పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

జిల్లాలోని పలు గ్రామాలలో, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 19( ప్రజా గొంతుక):





గద్వాల జిల్లాలో పలు గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసి, అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం మల్దకల్ మండలంలోని పెద్దొడ్డి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ప్రతి పనికి సంబంధించిన వర్క్ ప్రొఫైల్, ఖర్చు అంచనాలు, నిర్వహణ విధానాలను అధికారుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రిజిస్టర్లు,వర్క్ ప్రొఫైల్ వివరాలు, పనుల నిర్వహణ తీరు వంటి అంశాలనుసమగ్రంగాపరిశీలించారుఅన్ని రికార్డులు సక్రమంగా నిర్వహించాలనీ, ప్రతి పనికి సంబంధించిన వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, అప్డేట్ చేయడం తప్పనిసరి అని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతానికి జరుగుతున్న పనుల నుంచి పూర్తయిన పనుల వరకు అన్ని వివరాలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పనులలో ఎలాంటి లోపాలు లేకుండా పనులను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు.తదనంతరం, కలెక్టర్ ద్విచక్ర వాహనంపై వెళ్లి నర్సరీని పరిశీలించారు. మొక్కల పెరుగుదల కోసం సరైన సంరక్షణ చర్యలు తీసుకోవాలని, రోజూ నీరు పోసి సంరక్షించాలని సూచించారు. కంపోస్ట్ పిట్ పనులను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో డ్రైనేజ్ లీకేజీ సమస్యలపైనా ప్రత్యేక దృష్టి సారించి, వెంటనే సమస్యను పరిష్కరించేలా తగిన చర్యలు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. పశువుల షెడ్ను పరిశీలించి, పశుసంవర్ధన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ఆహారం, తాగునీరు, పరిశుభ్రత సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.అనంతరం మల్దకల్,అమరాయి గ్రామాలను సందర్శించి,అక్కడ జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. కుర్వపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న పౌల్ట్రీ షెడ్ల పనులను పరిశీలించి, పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓలు ఆంజనేయ రెడ్డి, ఉమాదేవి, పంచాయతీ రాజ్ డి.ఈ కబీర్ దాస్, ఏపీఎం సుజాత, టెక్నికల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## చదువే గొప్ప ధన నిధి

చదువే గొప్ప సంపద అని ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి పేర్కొన్నారు.

ప్రజా గొంతుక మార్చి 19 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో గల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని విద్యార్థులతో విద్యకు గల ప్రాముఖ్యతను వివరించారు. విద్య ద్వారానే సమస్తము సమకూరుతుందని,చక్కగా చదివి పదవ తరగతి ఉత్తీర్ణత కావాలని,తల్లితండ్రులను ఖచ్చితంగా సంతోషపరచాలని కోరారు.గత సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో 96% ఉత్తీర్ణత సాధించగా,ఈసారి కూడా మంచి ఫలితాలు సాధించాలని కోరారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వసతులను కల్పించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. ప్రభుదయాల్ తెలిపారు. పరీక్షకు సంబంధించిన సకల మెటీరియల్ తో పాటు ప్రత్యేక శిక్షణ అందించి ,పరీక్ష సామాగ్రిని సైతం నేడు అందించినట్లు ఆయన తెలిపారు.ఆయా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వర్గీకరణ బిల్లు విజయవంతం అయినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన మేకల రమేష్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పాసు చేయించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు ఎన్నో రాజకీయ పార్టీలు తమ రాజకీయ స్వార్థం కోసం మాదిగ జాతిని ఉపయోగించుకుని తర్వాత వదిలేశారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల బాధలు అర్థం చేసుకొని వర్గీకరణ బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రమేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం నిరంతరం శ్రమిస్తున్న మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ కి మరియు వర్గీకరణ కోసం అమరులైన అమరవీరులందరికి పాదాభివందనం చేస్తున్నట్టు ఆయన అన్నారు.

## పిల్లలతో తల్లిదండ్రులు స్నేహభావంతో మెలగాలి....ఎఫర్ట్ సంస్థ

పిల్లల యొక్క హక్కులకు భంగం కలగకుండా చూసినప్పుడే భావి భారత సమాజాన్ని నిర్మించగలం

మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య.ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్





స్థానిక మండల వనరుల కేంద్రం నందు ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల కమ్యూనిటీ సభ్యులు మరియు మండల స్థాయి ప్రభుత్వ అధికారులతో బాలల యొక్క విద్య మరియు రక్షణ పై నిర్వహించిన కన్సల్టేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తల్లిదండ్రులుగా గొప్ప ఆస్తిపాస్తులు ఇవ్వకపోయినా ఎలాంటి ఇబ్బందీ ఉండదని కానీ మంచి విద్యను అందించకపోతే ఆ పిల్లల భవిష్యత్తు అంధకారమయం అవుతుందని అన్నారు. మండలంలో ఏ గ్రామంలో కూడా బడి బయట పిల్లలు లేకుండా బాల కార్మికులు లేకుండా పిల్లలందరూ బడిలోనే ఉండే విధంగా తమ శాఖ ఇతర అన్ని శాఖల సమన్వయంతో పాటుగా ఎఫర్ట్ లాంటి సంస్థల సహకారంతో పనిచేస్తామని తెలిపారు.ఇదే కార్యక్రమంలో పోలీసు డిపార్ట్మెంట్ నుండి విచ్చేసిన పోలీస్ కానిస్టేబుల్ ఆదిత్య మాట్లాడుతూ పిల్లల రక్షణ కొరకు ప్రత్యేకించి చాలా మంచి చట్టాలు ఉన్నాయని ఎవరైనా పిల్లలు రక్షణ అవసరమయ్యే పిల్లలు తమ పోలీసు హెల్ప్ లైన్ నెంబర్ 100 ను సంప్రదించాలని అన్నారు. పిల్లలు ఎలాంటి మాదక ద్రవ్యాల బారిన పడకుండా, వాటి పట్ల ఆకర్షితులు కాకుండా పిల్లలతో తల్లిదండ్రులు స్నేహ భావంతో మెలుగుతూ మార్గ నిర్దేశనం చేయాలని కోరారు.రెవిన్యూ శాఖ తరపున విచ్చేసిన సీనియర్ అసిస్టెంట్ ఉపేందర్ రావు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో బాలకార్మికులు, బడిబయట పిల్లలు మరియు బాల్య వివాహాలు జరగకుండా అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తూ మండలాన్ని బాలల స్నేహపూర్వక మండలంగా మార్చడంలో అందరూ కృషి చేయాలని కోరారు.ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కుల కోసం వారి హక్కులు భంగం కలగకుండా ఉండటం కొరకు చైల్డ్ రైట్స్ అండ్ యు సంస్థ సహకారంతో గత మూడు సంవత్సరాలుగా బోనకల్ మండల స్థాయిలో అన్ని గ్రామాలలో తమ ప్రాజెక్టు సిబ్బంది అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు పిల్లల హక్కుల కొరకు కృషి చేస్తున్న ఎఫర్ట్ సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో సంస్థ సిబ్బంది కార్తీక్, కరుణ, అరుణ, నరసమ్మ, గురవమ్మ, రాణి, లాల్ బి, మౌనిక, ఉష, శ్రావణి, దేవమని పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
గురువారం 20 మార్చి 2025

# ప్రశాంతంగా విద్యార్థులు పరీక్షలు రాయాలి

ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో 10వ,తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలి.
ఉపాధ్యాయులు గజ్జి ప్రభాకర్, జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య)



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం కుసుమ సముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ, తరగతి విద్యార్థులకు గజ్జి ప్రభాకర్ ఉపాధ్యాయులు,జై భీమ్ యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు పుర్ర బాబు ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం నుంచి 10వ,తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని అన్నారు.మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు.ఆత్మ విశ్వాసంతో,స్వేచ్ఛయుత వాతావరణంలో 10వ,తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలి.మీ మంచి భవిష్యత్తుకు ఇది ఒక పునాది లాంటిదని సూచించారు.కాబట్టి పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రాఖ్యతలు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,మీ పాఠశాల అధ్యాపకులకు మంచి పేరు తీసుకరావాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్,ఉపాధ్యాయుల బృందం,గ్రామ జై భీమ్ యువశక్తి యువజన సంఘం సభ్యులు,వివేకానంద సంఘం అధ్యక్షులు ఈడిగి రాములు,గ్రామ పెద్దలు పుర్ర చంద్రయ్య,డి.కేశవులు,వడ్డే రాములు,సాయన్న,పులి యాదయ్య,దేగ శీను,యాదయ్య, మైసయ్య,వడ్డే తిరుమలయ్య,మమదాబాద్ సత్యం,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ....

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్

మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం బోనకల్ మండల పరిధిలో ఉన్న చిరునోముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ మరియు పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మాగి ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ కార్యదర్శి ప్రశాంతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు ఏవిఆర్ ఆచార్యులు, ఎం తిరుపతరావు, విష్ణువర్ధన్, మరియు యశ్వంత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.






# రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన వీర వనిత కామ్రేడ్ మల్లుస్వరాజ్యం

మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి19) సూర్యాపేట:




తెలంగాణ సాయుధ పోరాటంలో విసునూరు దేశ్ ముఖ్‌లు, రజకారులు, భూస్వాములకు వ్యతిరేకంగా 13 సంవత్సరాల చిన్నతనంలోనే తుపాకిని చేతబట్టి పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, ధైర్య శీలి, త్యాగశీలి వీరవనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్య మని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ 48వ వార్డు నందు సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో బుధవారం బొమ్మిడి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా మజ్జిగను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి సోదరి గా ప్రజాస్వామ్యంలో ప్రజల మధ్య జీవిస్తూ సామ్రాజ్యవాదుల్ని గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ధీశాలి అని, తాడిత, పీడిత ప్రజల పక్షాన పోరాడిన మహనీయురాలని కొనియాడారు. మల్లు స్వరాజ్యం సోదరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధులు భీమిరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి పేద ప్రజలకు రెండు లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేసి పేదల పెన్నిధిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.భూమి కొరకు, విముక్తి కొరకు పేద ప్రజల పక్షాన ఉద్యమానికి కదం తొక్కారని అన్నారు.ఈ కార్యక్రమంలో బొమ్మిడి అశోక్, దేవత్ కిషన్ నాయక్, బోళ్ల సోమిరెడ్డి, మోహన్ రెడ్డి, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ, సోమగాని శంభయ్య, చల్లా శ్రీనివాస్, చల్లా శేఖర్, అర్వపల్లి, తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి.




ప్రజా గొంతుక న్యూస్,( ప్రతినిధి మర్రిగూడ): నాంపల్లి మర్రిగూడలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా, సిపిఎం తెలంగాణ సాయుధ పోరాటంలో తుపాకి చేత పట్టి తొలి మహిళ దొరల కుటుంబంలో పుట్టి ఆ దొరస్వామి పైనే తిరుగుబాటు జెండా ఎత్తిన మల్లు స్వరాజ్యం, అన్న బి.ఎన్.రెడ్డి తో కలిసి పోరు బాటల్లో నడిచారు, అని సిపిఎం మండల కార్యదర్శి చంద్రమౌళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, రమణ, పగిళ్ల యాదయ్య, పెరమండ్ల కృష్ణ మరియమ్మ రవితేజ, కల్పన పూజ, పుష్ప ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ..ఛారిత్రాత్మక నిర్ణయం.

మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్
ప్రజా గొంతుక న్యూస్ రాయికల్





బీసీలకు 42 శాతం రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ ఆమోదం కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాల, క్షీరాభిషేకం తోపాటు పూలమాల వేసి అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.రిజర్వేషన్ల పెంపుకు రాజ్యాంగ సవరణ చేయించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు.తమిళనాడు లో రిజర్వేషన్లను రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో చేర్చినట్లు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను కూడా చేర్చాలని కేంద్రాన్ని కోరుతున్నట్లు తెలిపారు.పార్లమెంట్ లో ఆమోదం పొంది చట్టసభలు,విద్య,ఉద్యోగ రంగాల్లోని 42 శాతం అవకాశాలు దక్కితే హర్షిస్తామని పేర్కొన్నారు.అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బిసి బిల్లు ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమనీ,తెలంగాణ బిసి బిల్లుకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,మాజీ సర్పంచ్ ఎద్దండి భూమరెడ్డి,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఎద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, మసూద్,మురళి,మోబిన్,రామ్ రెడ్డి,గోపాల్,భూమా గౌడ్,బత్తిని నాగరాజ్,రాజేష్,బాపురపు రాజీవ్,గుమ్మడి సంతోష్,సాయికుమార్,అశోక్,తదితరులు పాల్గొన్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న సింగరేణి ఉన్నతాధికారులు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 19 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( రుద్రంపూర్ )



మత సామరస్యానికి ప్రతీకలు ఇఫ్తార్ విందులు. భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతీక అయిన భారత దేశంలో కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జీవించి నప్పుడే సమాజం లో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని కొత్తగూడెం సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ షాలేం రాజ్ అన్నారు.చుంచుపల్లి మండలం రుద్రం పూర్ లోని మస్జిద్ – ఏ– ఖుభా లో జమాతే ఇస్లామి హింద్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ఆయన మాట్లాడుతూ ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకోవాలని అన్నారు. కఠోరమైన ఉపవాసాలు మనిషి లో న్యాయం ధర్మం ఆప్యాయత అనురాగాలు పెంపోదిస్తాయనిఅని తెలిపారు , ఎవరైతే నీతి నిజాయితీ, నైతికంగా ఉన్నతులో వారే నిజమైన దైవభీతి పరులని అన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా యస్. ఓ. టు జి.యమ్ కోటి రెడ్డి మాట్లాడుతూ మతాలు వేరైనా మనమంతా ఒక్కటే అని మంచి మానవతా విలువలు పెంచే కఠోరమైన ఉపవాసాలు పాటిస్తూ దేశ వాసులంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన చేయాలి అని కోరారు.జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం రంజాన్ మాసం లో ఉపవాసాలు మనిషి లోని చెడులను దూరం చేసి ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని సమాజం లోని నిరుపేదలను ఆదుకునే గుణం అలవడుతుంది అని అన్నారు. ఈ మాసంలోనే మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరించింది అని, మంచి చెడుల విచక్షణ తెలిపి ఋజు మార్గం చూపే బోధనలు ఇందులో ఉన్నాయి అని, ఆ బోధనలకు అనుగుణంగా జీవించేలా రంజాన్ ఉపవాసాలు శిక్షణ గరుపుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి ఏరియా ఉపాధ్యక్షుడు రజాక్, కరుణాకర్రా,వురి శంకర్, గూడెల్లి యాకయ్య, షమీం , ఆలం, సోనూ బాయ్, షబ్బీర్, రబ్బానీ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరీక్షలో వంద శాంతం ఉత్తీర్ణత సాధించాలి

పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి మీ తల్లిదండ్రుల కన్నకలలు, ఆశయసాధనకు మీరు కృషి చేసి జీవితంలో స్థిరపడాలి.కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ,తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ, తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.మొదటగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్ అధ్యాపక బృందంతో కలిసి సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ నిర్వహించినారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బాలచందర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి అంటే క్రమశిక్షణతో మెలిగి పట్టుదలతో చదువుకొని గమ్యాన్ని చేరుకోవాలని అన్నారు.గత ఎనిమిది సంవత్సరాల నుండి పాఠశాలలో అనుభవం కలిగిన అధ్యాపకుల చేత విద్యాబుద్ధులు నేర్చుకొని, కలిసిమెలిసి ఉన్న మిత్రులను విడిచిపెట్టి పోవడం బాధాకరం అన్నారు.కానీ ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరపడాలి అంటే పదవ తరగతి మొదటి మెట్టు అని సూచించారు.అదేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం కూడా విద్యార్థుల గురించి కొన్ని మంచి విషయాలు నూరి పోయడం జరిగింది. తల్లిదండ్రులు పడిన కష్టాలను ఒకసారి గుర్తు చేసుకొని చదువు పట్ల దృష్టి పెట్టుకొని మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా ఎదగాలని సూచించారు.తర్వాత అధ్యాపకులతో కలిసి విద్యార్థులకు హాల్ టికెట్లు,పరీక్ష ప్యాడ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు గోపాల్,రాజు,చందర్,హరిప్రసాద్, బాల్ రాజ్,పాండు,బాలమణి, ఘంటసాల పెంటయ్య,పురుషోత్తం, బాల్య,హన్మ్య,రాజా,రాము, అఖిల్, వెంకటమ్మ,పాఠశాల విద్యార్థులు,హాస్టల్ సిబ్బంది,తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక సరఫరాకు జాయింట్ సర్వే నిర్వహించి నివేదికలు సమర్పించాలి

కామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.





కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రెవిన్యూ, మైనింగ్, భూగర్భ జల శాఖ, నీటిపారుదల శాఖల అధికారులతో జిల్లా స్థాయి సాండ్ (ఇసుక) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు కావలసిన ఇసుక నిమిత్తం జాయింట్ సర్వే నిర్వహించాలని రెవిన్యూ, మైనింగ్, భూగర్భ జల శాఖ, నీటిపారుదల శాఖల అధికారులను ఆదేశించారు. మంజీరా నదిపై జరిగే అక్రమ ఇసుక రవాణా అరికట్టడం కోసం చెక్ పాయింట్ల ఏర్పాటు చేయాలని రెవిన్యూ, పోలీసు, తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణా లను అరికట్టేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ మినరల్ డెవలప్మెంట్ పాయింట్ ల వద్ద సీసీ టివి లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, ఆర్డీఓ లు ప్రభాకర్, వీణ, మైనింగ్ సహాయ సంచాలకులు పి.నగేష్, ఇరిగేషన్, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవం.

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 19 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, కొత్తపేట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి తృతీయ వార్షిక మహోత్సవానికి స్థానిక నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మన్సూర్,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్, గ్రామ గౌడ కులస్తులు పెద్ద సంఖ్యల్లో పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో రక్తదానం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



కొడిమ్యాల మండలం సూరంపేట్ గ్రామానికి చెందిన మార్గం రమ డెలివరీ కోసం రక్తం తక్కువ ఉండటంతో ఓ పాజిటివ్ అవసరం అని వైద్యులు చెప్పడం తో వారి కుటుంబ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు చెలిమెల మల్లేశం ను సంప్రదించగా వెంటనే అదే బ్లడ్ గ్రూప్ కి సంబంధించిన తన బాల్య మిత్రుడు అడ్వకేట్ బొల్లె రమేష్ వెంటనే స్పందించి మానవత్వం చాటుకున్నారు వకీల్ బొల్లె రమేష్ ను బాధిత కుటుంబసభ్యులు బంధువులు స్నేహితులు అభినందించారు ఇది నేను 14వ సారి అని రక్త దానం చెయ్యడంలో ఎలాంటి హానీ ఉండదని రక్తం అవసరం తో ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని రక్త దానం మహా దానం అని వకీల్ బొల్లె రమేష్ అన్నారు

# విద్యకు ఇచ్చిన హామీ అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యకు మరోసారి మొండి చేయి చూపించింది. ఇచ్చిన హామీని నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ తెలిపారు.గత ప్రభుత్వానికి భిన్నంగా విద్యకు 15% నిదులు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఇ బడ్జెట్లో కేవలం 7.57% శాతం మాత్రమే కేటాయించడం బాదకరం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అమలు చేయకపోవడం తో విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంలో పూర్తిగా విఫలమయింది.ఈ ప్రభుత్వాలు విద్యకు అధిక నిధులు కేటాయించకపోవడం వల్ల 36 రాష్ట్రాలలో మన తెలంగాణ రాష్ట్రం విద్యాసామర్థ్యాలు అందిచడంలో 35 స్థానంలో ఉన్నది ఇది పాలక వర్గాల నిర్లక్ష్యమే కదా అని తెలిపారు.

# పదో తరగతి విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి

ఏవైనా సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించండి డీఈవో రమేష్ కుమార్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



జిల్లాలో 10వ తరగతి చదివే విద్యార్థులు తమ సందేహాల నివృత్తి కోసం టోల్ ఫ్రీ నెంబర్లను 9440648324,9885017701 లను సంప్రదించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుంచి చీఫ్ సూపరింటెండెంట్లు,డిపార్ట్మెంటల్ సూపరింటెండెంట్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా డిఇఓ రమేష్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మార్చి 21వ తేదీ నుంచి 2వ తేదీ వరకు 10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా జిల్లాలో జరిగే పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అధికారులకు సూచించారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఉదయం 9 గంటలకు అరగంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని డిఇఓ సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ఐదు నిమిషాల వరకు ఆలస్యం మాత్రమే అనుమతి ఉంటుందని ఆ తర్వాత వచ్చే విద్యార్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉండదని డిఇఓ సందర్భంగా స్పష్టం చేశారు.పదో తరగతి పరీక్షలు మార్చి 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి.ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు. పరీక్షల షెడ్యూల్ ప్రకారం మార్చి 21వ తేదీన మొదటి భాష,మార్చి 22వ తేదీ న రెండవ భాష,మార్చి 24వ తేదిన ఇంగ్లీష్,మార్చి 26వ తేదీన గణితం,మార్చి 28వ తేదిన ఫిజిక్స్,మార్చి 29వ తేదీన బయాలజీ,ఏప్రిల్ 2వ తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు జరగనున్నాయని, అందుకు అనుగుణంగా విద్యార్థులు సమయపాలన పాటించి, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసే క్షేత్రస్థాయిలో తల్లిదండ్రులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా ఏదైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లకు సమాచారం అందించాలని, విద్యార్థులు నేరుగా వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్ను డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని, ప్రవేట్ పాఠశాలల యజమాన్యం పదవ తరగతి విద్యార్థుల హాల్ టికెట్ విషయంలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్





చౌటుప్పల్ మండల పరిధిలోని కుంట్లగూడెం మరియు నేలపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ,విద్యార్థులకు బిఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో సమకూర్చిన పరీక్ష ప్యాడ్స్ ను మార్చి 21న పదవ తరగతిపరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ చేతుల మీదుగా విద్యార్థిని , విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ ను అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ప్రతి ఒక్క సబ్జెక్టులోకానీ ఏ ఒక్క సబ్జెక్ట్ లో లైనా 10/10 సాధించిన విద్యార్థిని , విద్యార్థులకు ఉపాధ్యాయులకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేస్తానని పోటీతత్వం ఉండాలని ఈ సందర్భంగా తెలియజేస్తూ పాలిటెక్నిక్ టీఎస్ఆర్జెసి ఎంట్రన్స్ టెస్టులు రాసి మంచి ఫలితాలు సాధించి అడ్మిషన్స్ సీటు సంపాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి. ఎలిజబెత్ బి గిరిధర్ పాధ్యాయులు ఎం. అశోక్ కె.పురుషోత్తం రెడ్డి , పి.సుజన, ఇ.అరుణాలత, హిందూమతి , తేజస్విని విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ పర్యటన

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



బుధవారం రోజున రాయికల్ మండలం బోర్నపల్లి, గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపడుతున్న నిర్మాణ దశలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ని మరియు అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను అలాగే ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలోకలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధను, డిఈ మిలిండు, ఎమ్మార్వో, ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగం ఎస్సీ వర్గీకరణ... 30 సంవత్సరాల మాదిగల పోరాటం

మహేశ్వరం మండల కేంద్రంలో అమరవీరుల చిత్రపటాలకు... మరియు మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం

- ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో చట్టం చేసినందుకు ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో నేడు చట్టం చేయడం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ, ఎర్ర గణేష్ మాదిగ వారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పిస్తూ టపాకాయలు పేల్చి స్వీట్లు పంచడం జరిగింది. ఈ సందర్భంగా వర్గీకరణ చట్టం అసెంబ్లీలో ఆమోదించబడిన సందర్భంగా సంబరాలు చేసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ మాదిగల మండే గుండె చప్పుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్రంలో గడచిన 30 సంవత్సరాలుగా ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఇట్టి పోరాటంలో ఎన్నో అవమానాలు ఎన్నో ఆటుపోట్లు ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడని అంతేకాకుండా ఈ ఉద్యమంలో అమరులు అయినా మాదిగ అమరవీరులకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా ఒక జాతి ఉద్యమమే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రకుల మైనార్టీ సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నాడని అందుకు ఉదాహరణ వికలాంగుల పెన్షన్ల పెంపు కోసం రేషన్ బియ్యం కోట పెంపుదల కోసం వృద్ధుల వితంతుల పెన్షన్ల కోసం పోరాటం చేసి విజయాలు సాధించిన చరిత్ర మందకృష్ణ మాదిగ కి ఘనత తక్కుతుందని ఆయన తెలిపారు అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రంలో గుండె జబ్బుతో బాధపడుతున్న చిన్నారులందరినీ ఏకం చేసి ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కొట్లాడి ఆపరేషన్లు చేయించడం జరిగిందని దానికి స్ఫూర్తి ఆరోగ్య శ్రీ పథకం అని ఆనాటి ముఖ్యమంత్రి నిండు శాసనసభలో తెలపడం మాదిగ జాతికే గర్వకారణం అని ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు చేసిన ఘనత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ కి దక్కుతుందన్నారు గడిచిన 30 సంవత్సరాల కల నెరవేరిన సందర్భంగా జిల్లాలోని జిల్లా లోని మండల గ్రామాలలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యకర్తలు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బానిసంచ కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్ ఎస్ పి జిల్లా అధ్యక్షుడు రావుగల్ల బాబు మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గట్టగాళ్ళ ప్రశాంత్ మాదిగ , ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి భక్కని రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ. ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు ఎర్ర నవీన్ మాదిగ, తొంట జంగన్న మాదిగ,శేఖర్ మాదిగ, నర్మాడ అర్జున్ మాదిగ, అధిరల స్వామి మాదిగ, తిరుమలి యాదయ్య, ఎర్ర శేఖర్, మహేష్ మాదిగ, శివ మాదిగ, నవీన్ మాదిగ, అర్జున్ మాదిగ, భక్కని రాజు మాదిగ ,నారాయణ మాదిగ, రాకేష్ మాదిగ, చంద్రయ్య మాదిగ, అనిల్ మాదిగ, నాగరాజు మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారికి జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ మండలం వడ్డెరకాలనీ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం ప్రీస్కూల్ విద్యార్థి విశ్వక్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు.అంగన్వాడీ టీచర్ బియ్యని సుజాత చిన్నారితో కేక్ కట్ చేయించి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....రెండు సంవత్సరాల 6 నెలల పిల్లలనుండి ఆరు సంవత్సరాల వయస్సు వరకు గల పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. వారికి సంబంధించిన అక్షరాభ్యాసం,అన్నప్రాసన, జన్మదిన వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించుకుంటూ పిల్లలకు ఆటపాటలతో విద్యనందిస్తూ పిల్లల మెదడు పెరుగుదలకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి అందించే సేవలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్ నిరుద్యోగ భృతి,జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



తెలంగాణ శాసన సభలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతను విస్మరించిందని డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వి. సైదులు,బి.శివ వర్మ అన్నారు. బుధవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్న యూత్ డిక్లరేషన్ లో భాగంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలండర్,నిరుద్యోగ భృతి ,యూత్ కమిషన్ ను ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చారు.కానీ ఈ బడ్జెట్లో నైనా నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే అంతవరకు 4వేల రూపాయల నిరుద్యోగ భృతి కి నిధులు కేటాయిస్తారేమోనని ఆశలు పెట్టుకున్నారు. కానీ బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా కూడా ఎన్నికల్లో ప్రధాన డిమాండ్ గా ఉన్న నిరుద్యోగ భృతి పదమే ఊసేత్తకుండా నిరుద్యోగ యువతను మోసం చేసిందన్నారు. పేరుకు మాత్రమే జాబ్ కేలండర్ ప్రకటించి షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్ వెయ్యడం లేదన్నారు. ప్రతి ఏడాది రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి కేవలం 57 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేసి గొప్పలు చెప్పుకుంటుందన్నారు.స్వయం ఉపాధి రుణాలు 6000 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పి అది కూడా ఐదు లక్షల మంది వరకే ఇస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత సుమారు 35 లక్షల మంది ఉన్నారు.రాజీవ్ యువ వికాసం పేరుతో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులో పేరు ఉంటేనే అర్హులని చెప్పడం సరైనది కాదన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక చాలామంది ఇబ్బందులు పడ్డారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను మంజూరు చేస్తామని చెప్పి ఇప్పటివరకు మంజూరు చేయలేదు.రేషన్ కార్డు లింక్ పెట్టకుండా రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు అందరికీ వర్తింప చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉపాధిరంగానికి కేవలం 900 కోట్లు కేటాయించడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించి నిరుద్యోగ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలకై రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ రేటును దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటనలకు ఇస్తున్న ప్రియారిటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. అదేవిధంగా క్రీడా రంగానికి కేవలం 465 కోట్ల నిధులు సరిపోవని అన్నారు ప్రతి గ్రామం,మండల,నియోజకవర్గ కేంద్రాల్లో క్రీడా మైదానాలను ఏర్పాటు చేస్తామని చెప్పినా ప్రభుత్వం బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు చేయకపోవడం క్రీడాకారులను విస్మరించిందన్నారు.యూత్ డిక్లరేషన్ హామీల ప్రస్తావనే లేకుండా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రకటనలకు పరిమితమవుతున్నది.కాబట్టి యువతను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా రేపు జిల్లా వ్యాప్తంగా డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తున్నట్లు తెలిపారు.

# జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థిని

అభినందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి

భువనగిరి మార్చి 19 ప్రజా గొంతుక ప్రతినిధి.



యాదాద్రి భువనగిరి జిల్లాలోని.రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రో బాల్ పోటీలు హైదరాబాద్ లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు నిర్వహించారు . ఈ పోటీలలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని శ్రీ లక్ష్మీ చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.శ్రీ లక్ష్మీ చందన తల్లిదండ్రులు వెలుగు చంద్ర శేఖర్ లింగమని గ్రామం ఎలికట్టే ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు మార్చి 28, 29, 30 న ఛత్తీస్గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయ స్థాయి త్రో బాల్ పోటీలలో పాల్గొననున్నారు . ఎంపికైన విద్యార్థినిని కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి , రామిని రమేష్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బట్టే సంతోష్ లు కాంగ్రెస్ నాయకులు అభినందించారు

# సోలిడార్ తెలంగాణ బదిరిల పాఠశాలలో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 19, కొండమల్లేపల్లి.






అర్హటిక్ యోగ వ్యవస్థాపకులు,ఆధునిక ప్రాణిక్ హీలింగ్ వ్యవస్థాపకులు మాస్టర్ చోవా కోక్సోయ్ మహా సమాధి రోజు సందర్భంగా గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ సోలిడార్ బదిరుల ఆశ్రమ పాఠశాలలో పళ్ళు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ చోవాకోక్సోయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచానికి అందించిన యోగ, ప్రాణిక్ హీలింగ్ యొక్క గొప్పతనాన్ని వివరించారు .పట్టణానికి చెందిన వింజమూరి సత్యనారాయణ అన్నదాన కార్యక్రమానికి సహకరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరివార్ కొండమల్లేపల్లి శక్తిపీఠం నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి, డాక్టర్ చెన్నుపాటి శ్రీహరి గోపాల చారి ఏరుకొండ రాము ,బచ్చు వెంకటేశ్వర్లు, ధనమ్మ, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, ఉపాధ్యాయులు సురేష్, చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.




# సుల్తాన్పూర్ లో రాజస్థాన్ అధికారుల పర్యటన

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/ఇరుగురాల ప్రశాంత్

ఏలిగేడు మండల కేంద్రంలో సుల్తాన్పూర్ గ్రామంలో రాజస్థాన్ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులను బుధవారం పర్యటించి తెలుసుకున్నారు పరిశుభ్రత పచ్చదనం చెట్లు పెంపొందించడం సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరావు, ఎలిగేడు ఎంపీడీవో భాస్కరరావు, సుల్తానాబాద్ ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, ఎంపీ ఓ, జూలపల్లి ఎంపిఓ, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ రాఘవులు, డీటీఎం సురేందర్, స్కూల్ హెచ్ఎం, ఏపీఓ ఐకెపి సిసి , గ్రామపంచాయతీ కార్యదర్శులు, వివో ఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## కార్యకర్తలను పరామర్శించిన శ్రీరాములు అందెల

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్):



మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు రేవెల్ల యాదగిరి మరియు దూసకంటి సురేష్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయాలపాలై చికిత్స పొందుతున్నారు ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఈరోజు ఉదయం వారిద్దరిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మండల బిజెపి అధ్యక్షులు యదిష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, మండల బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు నాగేష్, పాండు నాయక్, చిందం జంగయ్య, బొమ్మనమోని జంగయ్య, కాకి పరమేష్, శ్రీశైలం యాదవ్, ఒగ్గు శ్రీశైలం, ఆకుల నరేష్, యాదయ్య నరేష్, రాఘవేందర్, చింటూ, సాయినాథ్, గణేష్, బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉమా మహేశ్వర క్షేత్రంలో బిజెపి

### జిల్లా నూతన అధ్యక్షులు వేముల నరేందర్ రావు ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :

నాగర్ కర్నూల్ జిల్లా భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులైన నల్లమల ప్రాంతానికి చెందిన వేముల నరేందర్ రావు బుధవారం శ్రీ ఉమామహేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజ, అభిషేకాలు నిర్వహించారు.ఈ విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్ష పదవి అచ్చంపేట ప్రాంతానికి చెందిన వారికి రావడం పట్ల అచ్చంపేట బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. బీజేపీ ఆవిర్భావం నుండి ఉమ్మడి పాలమూరులో ఉన్న అచ్చంపేటకు మొదటిసారి అవకాశం రావడం పట్ల బీజేపీ శ్రేణులు ఆనందంతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేత మండికారి బాలాజీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొక్తాల రేణయ్య, జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులు, అచ్చంపేట,ఉప్పునుంతల,బల్మూర్, లింగాల మండలాల నాయకులు ఉమామహేశ్వరము వచ్చి బీజేపీ నూతన జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు కు స్వాగతం పలికారు. రాబోయే రోజుల్లో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ మయం కాబోతున్నదని జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు తెలిపారు.

## పేద వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను ఇవ్వాలి

వెంకట్ రెడ్డి సామాజిక కార్యకర్త ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



2025-26 సంవత్సరానికి టీఎస్ విద్యా బడ్జెట్ కేవలం 7.57% (23,108 కోట్లు) మాత్రమే, ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 15% కంటే చాలా తక్కువ. ఇది నిరాశాజనకమనీ సామాజిక కార్యకర్త వెంకట్ రెడ్డి అన్నారు.25-26 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్ మొత్తం 3,04,965 కోట్ల కాగా విద్యకు కేవలం 23,108 వేల కోట్లు (7.57%) మాత్రమే కేటాయించి సంక్షోభం లో ఉన్న ప్రభుత్వ విద్యను బయట పడేయలేరు. రాష్ట్ర వ్యాప్తంగా పౌర సమాజం విద్యకు 15% కేటాయించాలని పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ ముఖ్యమంత్రికి వేలాది ఇతరాలు రాసినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదు అనడానికి బడ్జెట్ లోన్ అంకెలే సాక్ష్యం. ఇప్పటికే ప్రభుత్వ విద్య మీద నమ్మకాన్ని కోల్పోయి 65% తల్లిదండ్రులు ఆర్థిక భారం అయిన ప్రైవేటు పాఠశాలలో చదివించుకుంటున్నారు. పేద వర్గాల పిల్లల కు నాణ్యమైన విద్య ను ఇవ్వాలనే ఆలోచన చేస్తున్నట్లు కనిపించడం లేదు. కేటాయించిన బడ్జెట్ అత్యధిక శాతం విద్యా శాఖ సిబ్బంది జీత భత్యాలకే ఖర్చు అవుతుంది.ఇంటిగ్రేటెడ్ ప్రతిష్టాత్మకం అని చెపుతున్న రెసిడెన్షియల్ పాఠశాలలు కిరాయి బిల్డింగులలో నడుస్తున్న వాటి స్థానం లో ఏర్పాటు చేస్తున్నవే తప్ప అదనంగా విద్యార్థులకు విద్య ను అందుకునే అవకాశం లేదని వెంకట్ రెడ్డి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ విజయం అమరులకు అంకితం..ఎమ్మార్పీఎస్

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో మూడు దశాబ్దాల మాదిగల ఆకాంక్ష నెరవేరిన సందర్భంగా ఎం ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జ్ కోట హనుమంతరావు అధ్యక్షతన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ గౌరవాధ్యక్షులు తోటపల్లి సాల్మన్ రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బలవంతపు నరసింహారావు మాదిగ, మాజీ అధ్యక్షులు మంద అశోక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు తోటపల్లి చిన్న సైదులు, కోట కొండ, మర్రి కరణం, రాజశేఖర్, వెంకటేష్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకోరులవలలోనుండి"బాబాయ్‌కుంట(తురకకుంట)నుకాపాడండి"

విసీకే పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ వందల ఏండ్లుగా ప్రజలకు వ్యవసాయానికి ఉపయోగపడుతున్న బాబాయ్ కుంట(తురకకుంట) బాబాయ్ కుంట(తురకకుంట)యొక్క ఎఫ్ టి ఎల్ మరియు బంపర్ జోన్ గా అధికారులు గతంలోనే నిర్ధారించారు. ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నేలు గ్రామంలోని బాబాయ్ కుంట (తురకకుంట)ను కాపాడటం గురించి అయినవోలు మండలం పున్నేలు గ్రామంలో తురకకుంటను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్ముతున్నారు.వందల ఏండ్లుగా ప్రజలకు వ్యవసాయానికి ఉపయోగపడుతున్న బాబాయ్ కుంట(తురకకుంట)అని కూడా పిలుస్తారు.రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించి ఫ్లాట్ చేసి అమ్ముతున్నారు.ఈ తురకకుంట యొక్క ఎఫ్ టీ ఎల్ మరియు బఫర్ జోన్ ను అధికారులు గతంలో నిర్ధారించారు.చెరువులు కుంటలు అక్రమ కబ్జాకు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న విషయము తెలుసు హనుమకొండ జిల్లా పరిధిలోని చెరువులు కుంటలు వాగులు ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని వాటిని కాపాడాలని విసికె హనుమకొండ జిల్లా కమిటీ పోరాడుతున్నాం.హైదరాబాద్ తరహా లో వాడ్రా రావాలని మా పార్టీ గతంలో చాలా కార్యక్రమాలు చేపట్టింది.ఈ నేపథ్యంలో అయినవోలు మండలం పున్నేలు గ్రామంలోని బాబాయికుంట(తురకకుంట) అక్రమనకు గురైందని మా పరిశీలనలో తేలింది.ఈ వాస్తవాన్ని తమ దృష్టికి తీసుకొస్తున్నాం.హన్మకొండ డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి తమరు ఈ సమస్యను విచారించి రియాల్టర్ల కబ్జా నుండి బాబాయ్ కుంట(తురకకుంట)పరిరక్షించాలని విసికె హనుమకొండ జిల్లా యూనిట్ కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాం.హనుమకొండ జిల్లా విసికె పార్టీ అధ్యక్షులు కన్నాల రవి వరంగల్ జిల్లా నాయకుడు సుమన్ బాబు మహారాజ్ లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## లింగోజిగూడెం స్మశాన వాటికను పరిరక్షించాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




చౌటుప్పల మున్సిపాలిటీలోని ప్రజల సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరు బాటలో భాగంగా లింగోజిగూడెం గ్రామంలో స్మశాన వాటిక కు ప్రహరీ గోడను నిర్మించి అంత్యక్రియలు జరపడానికి స్మశాన వాటికను నిర్మించి స్థానాల గదులు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ అన్నారు సిపిఎం పోరు బాటలో లింగోజిగూడ గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా గోశిక కరుణాకర్ గ్రామంలోని సమస్యలు తెలుసుకుంటూ సర్వే నిర్వహించడం జరిగింది లింగోజిగూడెంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్నటువంటి డ్రైనేజీని నిర్మించాలని లింగోజిగూడెంలో అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు పెన్షన్లు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా మున్సిపల్ నాయకులు పర్నే ధర్మారెడ్డి భావన్లపల్లి స్వామి పద్మ తూర్పునూరు వెంకటేష్,మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్ని వర్గాలకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గట్టు సాయిసుందర్ ముదిరాజ్

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




అన్ని వర్గాలకు సమచిత నాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని చౌటుప్పల్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ అన్నారు అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి మరియు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.

## మందుబాబుల వనం గా....పల్లె ప్రకృతి వనం

ప్రకృతి వనం పచ్చదనానికి దూరం....గ్రామాల పల్లె ప్రకృతి వనలు మద్యం సీసాలతో దర్శనమిస్తున్నాయి.

ప్రజా గొంతుక మార్చి 19 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల్లో పచ్చదనం నింపి చెట్లను పెంచి వాటి పచ్చదనం నుంచి వచ్చే స్వేచ్ఛమైన గాలితో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో అప్పటి ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ కి లక్షలు ఖర్చు చేసి పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది.కానీ ములకలపల్లి మండలం పాత గంగారం గ్రామ పంచాయతీ పాలవాగు గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు నాలుగు లక్షల అరవై అయిదు వెయిల రూపాయిలు.ఖర్చు తో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం మొక్కలు ఎండకు ఎండిపోయి వెలవెలబోతున్నాయ.దీనికి కారణం అధికారుల పర్యవేక్షణ చిత్తశుద్ధి లోపించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు.పంచాయితీ కార్యదర్శి అలసత్వంతో వాటిని నిర్వహణను గాలికి వదిలేశారు అని,నాడు ఏపుగా పెరిగిన పల్లె ప్రకృతి వనం మొక్కలు నేడు ఎండిపోయి జీవచ్ఛంలా నేలకొరిగాయి.ప్రభుత్వా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపమా తెలియదు కాని మండల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీ లో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం లో ఉన్న వృక్షలు నిరాదరణకు గురై వెల వెల పోతున్నాయి.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలలు నేడు ఎండిపోవడం జరుగుతుందని.పల్లె పకృతి వనాల కోసం లక్షలు,కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం నేడు స్థానిక అధికారులు పల్లె ప్రకృతి వనం నిర్వహణలో శ్రద్ధ వహించకపోవాడం తో నేడు ఎండిపోయి,ఆహ్లాదాన్ని పంచే పల్లె ప్రకృతి వనం నేడు ఎండిపోయి దర్శనమిస్తూ,వాటితో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పోకిరీల అడ్డాగా మారిందని ఆరోపణలు వస్తున్న అధికారులు మాత్రం పర్యవేక్షణ కరువైంది.గ్రామా పంచాయితీ ల పల్లె పకృతి వనం పై అధికారులు దృష్టి సాధించాలని గత వైభవాన్ని తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## విద్యార్థులకు ఎగ్జా మ్ పాడ్, పెన్, పెన్సిల్ లను అందజేసిన మాజీ కార్పొరేటర్ సాయిబాబా

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 19 (ప్రజాగొంతుక):




గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిధిగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పాల్గొన్నారు.ఈ . కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి పరీక్షల సందర్భంగా ప్రతి సంవత్సరం లాగానే విద్యార్థులకు కొమిరిశెట్టి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఎగ్జామ్ పాడ్, పెన్, పెన్సిల్, జియోమెట్రీ బాక్స్, స్కేల్ లను కొమిరిశెట్టి సాయిబాబా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి ,ఎ ఎస్ ఐ ఎండీ రహీం , గాలి నరహరి, రాం భూపాల్ రెడ్డ్, సయ్యద్ అహ్మద్, జ్యోత్స్న, వీణమ్మ, వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువులను సుందర శోభితంగా తీర్చిదిద్దుతాం ....చెరువుల సుందరీకరణ పనులకు ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన

**శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 19 (ప్రజాగొంతుక):**







శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 64 చెరువుల ను సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని పిఏసి చైర్మన్ ఎమ్మెల్యే గాంధీ అన్నారు. పటేల్ చెరువు,పెద్దకుడి చెరువు, రామసముద్రం కుంట చెరువు, నాయనమ్మ కుంట సుందరికరణ పనులకు బుధవారం చెరువుల సుందరికరణలో భాగంగా %చీవఇబం ఒవశ్రీవష్ మీుశ్రీశ్రీం% కంపెనీ, %×+ఖా, ఎణఖీజ% బ్యాంక్ ల వారి %జూ=% ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టనున్న చెరువుల పునర్జీవనంలో భాగంగా సుందరికరణ మరియు పునరుద్ధరణ పనులకు లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగవాడ్ గారు, కార్పొరేటర్ శ్రీ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ , %×+ఖా, ఎణఖీజ% బ్యాంక్ ప్రతినిధుల తో కలిసి పిఏసి చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ని 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే నా ధ్యేయంగా పనిచేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షలు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకొని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానమని అన్నారు.మియపూర్ లో అన్ని చెరువులకు సుందరికరణ భాగ్యము కలిగినది . త్వరలోనే మియపూర్ రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లదకరమైన వాతావరణం అందించడమే నా లక్ష్యం అని గాంధీ తెలిపారు., చెరువు పునరుద్ధరణ ప్రభుత్వం, పరిశ్రమలు మరియు సమాజం మధ్య భాగస్వామ్య ప్రయత్నాలు అర్ధవంతమైన పర్యావరణ పురోగతిని ఎలా నడిపించగలదో చెప్పడానికి ఒక శక్తివంతమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ కీలకమైన సహజ వనరులను పునరుజ్జీవింపజేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా భవిష్యత్తులో సుస్థిరమైన అభివృద్ధి కోసం ఒక నమూనాను ఏర్పాటు చేస్తుంది" అని అన్నారు. మియపూర్ లోని చెరువులకు కు నేటి తో దశ దిశ మారినది అని, ఎన్నో ఏండ్ల సమస్య నేటి తో తిరునని, శాశ్వత పరిష్కారం దిశగా చెరువులను అభివృద్ధి చేపట్టడం జరిగినది అని, మురికి కూపంలాంటి చెరువులకు స్వచ్ఛమైన మంచి నీరు లాంటి చేరువుళ్లుగా తీర్చిదిద్దాడమే ధ్యేయం గా పని చేసి నిరూపించడం జరుగుతుంది అని ,చెరువుల పునర్జీవనం తరువాత సుజల జలం తో అపురూప దృశ్యకావ్యం గా ఆవిష్కృతమైతది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు.%చీవఇబం ావశ్రీవష్ మీుశ్రీశ్రీం ,×+ఖా, ఎణఖీజ% బ్యాంక్ %జూ=% ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుందరికరణ చేపట్టుటకు ముందుకు రావడం చాలా అభినదించదగ్గ విషయం అని, సమాజ హితం ,సమాజ సేవ చేయడం కోసం ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయ అని, సాఫ్ట్ వెర్ సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు. చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు త్వరితగతిన చేపట్టడం జరుగుతుంది అని,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని,ఎమ్మెల్యే గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ , మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (%ఖ+ణ%) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం ,పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని ఎమ్మెల్యే గాంధీ గారు పేర్కొన్నారు చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం మరియు చెరువు యొక్క అలుగు నిర్మాణము, సుందరికరణ పనులు చేపడుతున్నాం అని ,చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ హైద్రాబాద్ సెంటర్ హెడ్ విషాంత్ దుగ్గల్, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ ముంబయి హర్ష బర్ద, %×+ఖా% ప్రతినిధులు నికిత్ కుమార్, ఈదర ఫణిద్ర మరియు ఐటీ సంస్థ ప్రతినిధులు రామ్ బొట్ట, చైతన్య, మాల్స్ ప్రతినిధులు , నాయకులు ,కార్యకర్తలు , కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల గణన బీసీలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి ..ఈ ఆస్తిని కాపాడుకోవాల్సిన బాధ్యత బీసీలందరిపై ఉంది : జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 19 (ప్రజాగొంతుక):**







ఈ కుల గణన బీసీలకు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ఆస్తి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.ఎవరు అడగక ముందే తన బాధ్యతగా తీసుకున్న రాహుల్ గాంధీ ,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కే ఈ రిజర్వేషన్ల సాధ్యమని అన్నారు.బీసీ రిజర్వేషనల్లో దేశానికి తెలంగాణ ఆదర్శం,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు/ఎస్సీకి వర్గీకరణ చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు .దేశంలోనే తొలిసారిగా తెలంగాణలోని కాంగ్రెస్ సర్కారు కులగణన చేపట్టి ఆదర్శంగా నిలిచిందని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.నేటి నుంచి నియోజకవర్గ పరిధిలో ఘనంగా సంబరాలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని,సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని,బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట బాధ్యత చేసిన కాంగ్రెస్ పార్టీ,ముఖ్యమంత్రివర్యులు శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ పిసిసి అధ్యక్షులు శ్రీ.బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని చందనగర్ డివిజన్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కాంగ్రెస్ అధినాయకులు .రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రిజర్వేషన్ కమిటీ చైర్మన్ లు,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ,మైనారిటీ నాయకులు షబీర్ అలీ,ఫాయిమ్ క్కురీషి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జగదీశ్వర్ గౌడ్ ,నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు.బీసీ కుల గణన ఒక సాహసోపేత నిర్ణయం అని,త్రికరణ శుద్ధిగా లెక్క తేల్చిన ఘనత మన తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందని,వందేళ్లలో జరగనిది తెలంగాణ రాష్ట్రంలో 100 శాతం సరైన లెక్కలు తేల్చారని అన్నారు.ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్,మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్,శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్డినెటర్ రఘునందన్ రెడ్డి,నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,మహిపల్ యాదవ్,విరేశం గౌడ్,కట్ల శేఖర్ రెడ్డి,నరందేర్ గౌడ్,ఉరిటీ వెంకట్ రావు,మన్నెపల్లి శంబశివరావు,సుదర్శన్,డివిజన్ అధ్యక్షులు అలీ,జహంగీర్,భరత్ గౌడ్,రేణుక,బాప్పక యాదగిరి,మరేళ్ల శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షులు సురేష్ గౌడ్,విజయభాస్కర్ రెడ్డి,శేఖర్ ముదిరాజ్,పట్వారీ శశిధర్,సౌందర్య రాజన్,యలమంచి ఉదయ్ కిరణ్,రవి కుమార్,ఓబీసీ నాయకులు హరికిషన్,రామచందర్, కంకారెడ్డి,సాయన్న,వెంకట్ నారాయణ,నర్సింగ్ రావు,దుర్గేష్,రాజా రెడ్డి,నవీన్ రెడ్డి,యాదయ్య గౌడ్,కార్తిక్ గౌడ్,ప్రణయ్ గౌడ్,సత్య రెడ్డి,కృష్ణ గౌడ్,నర్సింహ గౌడ్,హరనాథ్ గౌడ్,పరుశురాములు,యకయ్య,కుమార్ యాదవ్,యాదగిరి,మైనారిటీ చైర్మన్ అజీమ్,నాయకులు ఆయాజ్ ఖాన్,హనీఫ్,సయ్యద్ బాబా,గఫర్, ముజీబ్,ముక్రం, జావేద్,యూసుఫ్,మౌలానా,నజీర్,సాజిద్,పాషా,అశోక్,రాంబాబు,హరి,శ్రీను,నవీన్,పద్మ రావు,లక్ష్మణ్,మల్లేష్,కృష్ణ,ప్రసాద్ ముదిరాజ్,మల్లేష్,మహేష్,రాజేష్,మహిళలు కల్పన ఏకాంత్ గౌడ్,నళిని,ప్రియదర్శిని,పార్వతి,రాజలక్ష్మి,జయ,శాంత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 19 :



మెదక్ జిల్లా డీఈవో రాధా కిషన్ శివంపేట మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది.ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించగలరులేనియెడల శాఖాపరమైనటువంటి చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు ఇందులో భాగంగా జడ్పీహెచ్ఎస్ చండీ పాఠశాలలో ప్రార్థన సమయానికి హాజరైనారు ఆ తర్వాత పిఎస్ చెంది పాఠశాలను అదేవిధంగా జడ్పీహెచ్ఎస్ గోమారం పీఎస్ ఎస్సీ కాలనీ గోమారం పీఎస్ శివాలయం నగర్ పిఎస్ చిన్న గొట్టిముక్కల జెడ్పిహెచ్ఎస్ చిన్న గొట్టిముక్కల పాఠశాలలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ కంప్యూటర్ ఆధారిత బోధనా విద్యను పరిశీలించడం జరిగింది.వెనుకబడిన విద్యార్థులకు మెరుగైన విద్యా అందించడం కోసం కంప్యూటర్ ఆధారిత బోధన జరుగుతుంది పిఎస్ చెంది, పిఎస్ చిన్న గొట్టుముక్కల పాఠశాలలో జరుగుచున్నది ఈ ప్రోగ్రాం డిఇఓ పరిశీలించడం జరిగింది.ఇందులో భాగంగా ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని సూచించడం జరిగింది.కార్యక్రమంలో డీఈవో వెంట శివంపేట మండల ఎంఈఓ బుచ్చనాయక్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు సిఆర్పిలు దాసు, రవీందర్, అంజ పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్

- బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన జైపాల్
- కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పక నిలబెట్టుకుంటుంది

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 19 (ప్రజాగొంతుక) :

బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించడంపై మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జేరిపేటి జైపాల్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ మాట ఇచ్చిందంటే తప్పక నిలబెట్టుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఏదైతే ఇచ్చిందో అదే విధంగా నిండు అసెంబ్లీలో చట్టం చేసి మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని మరోసారి నిరూపితం అయింది అని తెలియజేశారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో అనేకమంది బీసీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కార్పొరేటర్లు కౌన్సిలర్లు కానుండడం నిజంగా శుభసూచకం. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కన్వీనర్ సూర్య రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆందోల్ మైసమ్మ దేవస్థానం హుండీ లెక్కింపు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం పరిధిలోని ఆందోల్ మైసమ్మ దేవస్థానం యొక్క హుండి నందు భక్తుల ద్వారా వచ్చిన కానుకలను విప్పి లెక్కించడం జరిగినది. 115 రోజులకు గాను 13,76,523 రూపాయలు వచ్చినవి అని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమములో ఎంవెంకటలక్ష్మి పరిశీలకు రాలు భువనగిరి డివిజన్ మరియు చిలుకూరి మల్లారెడ్డి చైర్మన్ ధర్మకర్తలు బుర్ర స్వామి గౌడ్ కంచర్ల ప్రవీణ్ రెడ్డి అత్తాపురం అంజిరెడ్డి గుండ్ల అశోక్ చిట్టంపల్లి జంగయ్య ఎల్లంకి రమేష్ చారి ఈడుదుల పరమేష్ యాదవ్ చేపూరి మహేష్ పబ్బు కిరణ్ గౌడ్ సంగెం యాదమ్మ మల్లేష్ ఎలువర్తి రవీందర్ అర్చకులు వి శివప్రసాద్ శర్మ ఏ సత్తిరెడ్డి జూనియర్ అసిస్టెంట్ దుర్గా శివశక్తి సాయి సేవ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించినైనదని తెలియజేశారు.

# సేవా కార్యక్రమాల్లో షేక్ సత్తార్ సాహెబ్

ప్రజాగొంతుక (హైదరాబాద్ ప్రతినిధి)





బాస్ అనాధ శరణాలయం బాల్య అనాధ విద్యార్థుల హోమ్ సూపర్వైజర్ శ్రీమతి హేమలత గారి విజ్ఞప్తి మేరకు ఉస్మాన్ గంజి, గార్లిక్ మార్కెట్ ప్రక్కన ఉన్న 30 మంది అనాధ విద్యార్థులకు కుల, మత, దైవానికి అతీతంగా మా కేర్ మరియు కన్సర్న్ సేవా సమితి సహాయ కార్యక్రమాలలో భాగంగా దైవం కల్పించిన అవకాశంతో మా చిన్న కూతురు డాక్టరు షేక్ సబీహా షాహీన్, అల్లుడు షరీఫ్ వారి ఆర్థిక సహాయంతో పవిత్ర రంజాన్ మాసంలో ఆ 30 మంది అనాధ బాలురకు పళ్ళు, అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినది,ఈ కార్యమంలో షేకు సత్తార్ సాబ్, సతీమణి శ్రీమతి షేక్ రుకియా బేగం సుల్తానా తో పాటు ఆ శరణాలయం లో పనిచేస్తున్న ఎంప్లాయ్ అంజలి పాల్గొనడం జరిగినది.

# యువత,విద్యార్థులు డ్రగ్స్, గంజాయి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 19, కొండమల్లేపల్లి.




కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఎస్.ఎఫ్.ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహిస్తున్న షహీద్ భగత్ సింగ్ స్మరక యువజన ఉత్సవాల పోస్టర్ ను కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు ఆవిష్కరణ చేయడం జరిగింది.అనంతరం కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి గారు మాట్లాడుతూ విద్యార్థులు,యువత డ్రగ్స్, గంజాయి లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్,గంజాయి నిర్మూలన కోసం కృషి చేయడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత అన్నారు. నేటి యువత లో కొద్దిమంది చెడు వ్యసనాలకు అలవాటుపడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. దేశంకోసం ప్రాణార్పణ చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి తో యువజన ఉత్సవాలను నిర్వహించడం ఎస్.ఎఫ్.ఐ, డి.వై.ఎఫ్.ఐ సంఘాలు సే నో టూ డ్రగ్స్ నినాదంతో క్యాంపెయిన్ నిర్వహిస్తుండటం జరుగుతుంది. సామ్రాజ్యవాదులు, బ్రిటిష్ తెల్లదొరలు భారత దేశ ఖనిజాలు, సంపదను దోపిడి చేస్తుంటే దానికి వ్యతిరేకంగా మొదటి సారిగా పోరాడిన వ్యక్తులు భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్ ముఖ్యంగా భారత దేశ స్వాతంత్రం కోసం భగత్ సింగ్ 23 సంవత్సరంలోనే తన ప్రాణాలను దేశం కోసం త్యాగం చేశారు భారతదేశ సంపద దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడికి దక్కాలని బ్రిటిష్ వారి దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసినారు. కాబట్టి ప్రతి ఒక్కరికి దేశ సంపద అందాలి అంటే యువత భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ పాలకుల మీద తిరగబడ్డ వలసిన అవసరం ఉంది. నేటి యువతకు నేటి విద్యార్థులకు అతను దిక్సూచి అని కొనియాడారు. భగత్ సింగ్ కేవలం ఒక వీరుడుగా మాత్రమే అందరికి తెలుసు కానీ నీ అతనొక అధ్యయనశీలి,అతను ఒక రచయిత, ఆయన రాసిన రచనలు వ్యాసాలు చూస్తే అప్పటికి భారతానికే కాకుండా ఇప్పుడు మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఆయన వ్యాసాలలో ఒక దిశానిర్దేశం దొరుకుతుంది అని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితులను చూస్తే, ఆయన రాసిన మత ఘర్షణలు వాటి నివారణ, అంటరానితనం అనే వ్యాసాలలో దేశ ప్రజలు ఎలా మెలగాలో వివరించారు. భగత్ సింగ్ అతను జైలు నుండి, పంజాబ్ విద్యార్థి మహాసభలకు పంపిన సందేశం, దేశం పట్ల రాజకీయాల పట్ల ఎలా ప్రవర్తించాలో రాశారు. కాబట్టి విద్యార్థి లోకమంతా భగత్ సింగ్ స్ఫూర్తి తీసుకుని చదవాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశంలో ప్రతి జిల్లాలో భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డివిజన్ %ాఖీ×,త్ఖీ×% నాయకులు ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జెల్లెల ఇద్ది రాములు బుడిగ వెంకటేష్, పొట్ల రాకేష్, దున్న రవి, రామావత్ రాజేష్,ఉప్పల గణేష్, లతా నియల్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు త్రాగునీరు లేక కరువుతో అల్లాడుతున్న జనం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రాంతంలో సాగు త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు గత పాలకులు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలతో ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు త్రాగునీరు శాశ్వత పరిష్కారం చూపాలని భావించిన పాలకుల వైఫల్యంతో సాగు త్రాగునీరు రాక కరువుతో అల్లాడుతున్న ప్రాంతం .ఈ ప్రాంత రైతాంగం తక్షణ సాగునీరు కోసం అనేక దఫాలుగా పోరాటాల ఫలితంగా పిలాయిపల్లి కాల్వ వచ్చినది దీని ఫలితంగా కొంత భూమి సాగులోకి వచ్చినది నేటికీ కాల్వను పూర్తి చేసి పిల్ల కాలువలతో ఆయా గ్రామాలలోని కుంటలు చెరువులు నింపి ఎక్కువ భూమిలోకి రావలసి ఉండే నేటికీ పూర్తి కాకపోగా రైతులే సొంత ఖర్చులతో పిల్ల కాలువలు ఏర్పాటు చేసుకొని అక్కడక్కడ కుంటలు చెరువులు నింపుకొని సాగు చేస్తున్నారు . కాలువ నీరు సరిగా రాక పంటలు ఎండిపోవడం భూగర్భ జలాలు అడుగంటడం బోరులు వేసినా చుక్క నీరు రాకపోవడం రైతాంగం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా పిల్ల కాలువలు పూర్తిచేసి పిల్ల కాలువలతో పెద్ద కొండూరు చెరువు నింపి చిన్న కొండూరు మందొల్ల గూడెం కుంట్ల గూడెం నేలపట్ల జై కేసారం లింగోటం అంకిరెడ్డిగూడెం పంతంగి రెడ్డిబావి ఆరెగూడెం కాట్రేవ్ గ్రామాలలోని కుంటలు చెరువులు నింపినట్లయితే వేల ఎకరాల భూమి సాగులోకి వస్తుందని అన్నారు భూగర్భ జలాలు పెరిగి బావులు బోర్ల కింద మరింత భూమి సాగులోకి వచ్చే దీని పాలకులు పూర్తి చేయకుండా ఈ ప్రాంత ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారు ఇప్పటికైనా పాలకులు ఈ ప్రాంతం సాగు త్రాగునీరు అందించడం లో తగిన చొరవ చూపాలని కాబట్టి తక్షణమే పిలాయి పెల్లి మెయిన్ కాలువను నుండి పిల్ల కాలువలు ఏర్పాటు చేసి గొలుసుకట్టు కుంటలు చెరువులు నింపి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాలని చిన్న నీటిపారుదల శాఖ అధికారి కే మనోహర్ ను తెలంగాణ రైతు సంఘం చౌటుప్పల్ మండల కమిటీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో దీరక సంజీవరెడ్డి రైతు సంఘం మండల అధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మండల కార్యదర్శి పొట్ట శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆకుల ధర్మయ్య రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి యాదయ్య దాస్ కిష్టయ్య జంగారెడ్డి ఎండి పాషా శ్రీశైలం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు



# కాంగ్రెసుతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం. డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు. కుల్కచర్ల,ప్రజాగొంతుక,(ఘంటసాల పెంటయ్య) :

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం వద్ద గేరిలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కొనియాడారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రతి పల్లెకు గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి స్థానిక గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తమ్మలి రాంచంద్రయ్య, జోగు వెంకటయ్య గౌడ్,మార్కెట్ డైరెక్టర్ నాగని ఎల్లయ్య,సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము శ్రీనివాస్,దొమ్మ బాలయ్య, బాలకృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు కొడుదుటి భాను,నాగని మురళి,పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వ్యాపారస్తుడు లైసెన్స్ కలిగి ఉండాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్

ప్రజాగొంతుక,చౌడాపూర్:





బుధవారం రోజున కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ చౌడాపూర్ మండలంలో పర్యటించారు.మండల పరిధిలోని చౌడాపూర్ మరియు మరికల్ గ్రామ వ్యాపారస్తులకు నోటీసులు జారీ చేశారు.వ్యాపారస్తులుప్రతి ఒక్కరూ లైసెన్సులు కలిగి ఉండాలి అని అన్నారు.ఈ కార్యక్రమం లోమార్కెట్ సూపర్వైజర్ రాములు,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం....

- రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రజా ప్రభుత్వం..- ఇందిరమ్మ రాజ్యంలో సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుంది
- జర్నలిస్ట్ ల నూతన భవనం ప్రారంభించడం సంతోషకరం- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మార్చి 19 )





ఎన్నో ఏండ్లుగా నలుగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేలా బీసీలకు రాజకీయ, ఉద్యోగ, విద్య, ఆర్థిక రంగాలలో 42 శాతానికి రిజర్వేషన్ల పెంపు బిల్లు,ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదింపజేయడం చారిత్రాత్మకమని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధినేత రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ లోక్ సభ విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా జనాభా లెక్కల ప్రకారం బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి బీసీ రిజర్వేషన్లు పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడం తో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, న్యాయవాది జీవన్ రావు, రామాయంపేట మండల నాయకులు సుప్రభాత్ రావు, యాదగిరి, రమేశ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గోవింద్ నాయక్, చిన్నశంకరంపేట మండల నాయకులు రాజిరెడ్డి, సాన సత్యనారాయణ, గోపాల్ రెడ్డి, నార్సింగి మండల అధ్యక్షులు, మెదక్ మండల నాయకులు శ్రీనివాస్ చౌదరి, శంకర్, సిద్దయ్య, హవేళీఘణపురం మండల నాయకులు లక్ష్మరు శ్రీనివాస్, యువజన జిల్లా అధ్యక్షులు పరశురాం గౌడ్, మెదక్ పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ లు మేడి మధుసూదన్ రావు, ముస్తాపురం రాజలింగం, ఆవారి శేఖర్, ప్రవీణ్ గౌడ్, రాగి అశోక్, లక్ష్మినారాయణ గౌడ్, బొద్దుల క్రిష్ణ, వసంత్ రాజ్, సమీయొద్దీన్, గోదల సాయి, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మంగ మోహన్ గౌడ్, భూపతి యాదవ్, మహిపాల్, సుభాష్ చంద్రబోస్, ముజాబ్ అలీ, లల్లూ, పెద్ద అహ్మద్, దేవులా, టి. రాము, కొండ శ్రీను, వెంకటనారాయణ, రితీష్, దయాసాగర్, గాడి రమేశ్, మైసన్, అమీర్, ఉమర్, సాధిక్, ప్రభాకర్, ప్రవీణ్, స్వరూప లతో పాటు తదితరులు పాల్గొన్నారు.జర్నలిస్ట్ ల కల సాకారమైంది...నూతన భవనం నిర్మాణం ప్రారంభించడం సంతోషకరంలి మెదక్ జిల్లా జర్నలిస్ట్ ల కల సాకారమైందని, మెదక్ జిల్లా ప్రెస్ క్లబ్ నూతన భవనం ను ప్రారంభించడం సంతోషకరం అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని స్టేడియం దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే రోహిత్ ప్రారంభించారు. అనంతరం జర్నలిస్ట్ లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు శాలువా కప్పి, మెమొంటో తో ఘనంగా సత్కరించారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరం... కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి ఆడబిడ్డలకు వరంలాంటిది అని మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు బుధవారం హవేళీఘణపురం మండల కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయ ఫలితమే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుఆమోదం

-వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ -ఎస్సి వర్గీకరణకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు కు కృతజ్ఞతలు...ఏఎంసి చైర్మన్
ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం పట్ల ఎస్సి మాదిగ కులానికి చెందిన ఏఎంసి చైర్మన్ గా ఆనందంగా,గర్వంగా ఉంది...ఏఎంసి చైర్మన్
ఎస్సి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం పొందడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం... -ఎస్సీ వర్గీకరణను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించడం ఎంతో హర్షనీయం...ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో మాదిగల దశాబ్దాల కల సాకారమైంది...

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):







తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సి వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన శుభసందర్భాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం,ల్యాబర్తి గ్రామంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు చిత్రపటానికి మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగార ప్రీతం చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ...స్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుంది.కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్,భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలిపారు.సిఎం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత మరియు కమిట్మెంట్తోనే నిన్నటి రోజున ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు-2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు మరి ముఖ్యంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్ననన్నారు.వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు అంకితం అలాగే పోరాట వీరులుగా నిలబడ్డ ఎమ్మార్పీఎస్ శ్రేణులకు,యావత్తు మాదిగ జాతికి,అండగా ఉన్న సమాజానికి అంకితం అని తెలిపారు.దళితుల్లో ఎక్కువ భాగంగా ఉన్నది అందులోనూ పేదరికంలో ఉన్నది,వెనకబడిన జాబితాలో ఉన్నది,లబ్ధి పొందాల్సింది మాదిగలు మరియు ఉప కులాలె అని వారికీ వారి వారి జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కడం సంతోష దయాకం అన్నారు.ఎస్సి వర్గీకరణ ద్వారా ఎవరి వాటా వారు పొంది అన్నిరంగాల్లో ఉన్నతంగా ఎదుగుతారని అదేవిధంగా దళిత జాతుల్లో నూతన వెలుగులు నిండుతాయని ఆకాంక్షించారు.రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన సందర్భంగా ఆ రిజర్వేషన్లను పెంచి మాదిగ,మాదిగ ఉప కులాల జనాభా నిష్పత్తి ప్రకారం వాటాను అందజేయాలని కోరారు.ఎస్సి వర్గీకరణకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకి,అధికార యంత్రాంగానికి,మీడియా విభాగానికి,పోలీస్ వ్యవస్థకు,సంఘాలకు,విద్యార్థి,ఉద్యోగ,మహిళా సంఘాల బాద్యులకు,కళానేతలకు,ప్రజాస్వామిక వాదులకు,మేధావులకు,శ్రేయోభిలాషులైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏద్దు సత్యనారాయణ,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు తుల్లా రవి,ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదు ముల్ల భాస్కర్,జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్,సంకినేని దేవేందర్ రావు,గుంటి కుమారస్వామి,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,నాయకులు మరుపట్లా సాయికుమార్,చిన్నాల దేవేందర్,ఎండీ వలిపాష,మైధం బుచ్చిమల్లు మడత రాములు,సరారావు నిరంజన్,అకులపెల్లి చెరాలు,సంకినెని వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,సంకీనేని కోమురుమల్లు తదితరులు పాల్గొన్నారు.




# కొండగట్టు అంజన్న సేవలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి

ప్రజా గొంతుక/మల్యాల




ఎమ్మెల్సీ అంజి రెడ్డి కుటుంబ సమేతంగా శ్రీ ఆంజనేయస్వామి వారిని బుధవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు వేదోచ్చరణతో స్వాగతం పలికారు. ఎన్నికలకు ముందు అంజన్న సన్నిధిలో కట్టిన ముడుపును చెల్లించుకున్నారు.అంజి రెడ్డి మాట్లాడుతూ ఆంజనేయస్వామి దయ వల్లనే గెలిచానని.ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. మండలంలోని పట్టభద్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు,మల్యాల మండల అధ్యక్షులు గాజుల మల్లేశం, భోగ ప్రవీణ్, సంగేని రవి, కిల్లిటి రమేష్, బొట్ల ప్రసాద్, పిల్లి రాజశేఖర్, కట్కం హర్షవర్ధన్, సమ మహిపాల్ రెడ్డి,పొనగంటి గౌతం, కోల వంశీ, గడ్డం చిన్న మల్లేశం, కొక్కెర మల్లేశం యాదవ్, రంజిత్, ముత్యాల మధు, నీలం రవి, ఆనందం, డబ్బు గోవర్ధన్ రెడ్డి, రాజ్ కుమార్, హరీష్, పన్నాటి మల్లేశం, వినోద్, మౌనిక్, అనిల్, చందు, పొన్నం సాయికుమార్, నాగరాజు, మధు, గంగాధర్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై సంబరాలు

ప్రజా గొంతుక ఎలిగేడు

తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం ఎలిగేడు మండల ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లను పంపిణీ చేశారు 30 ఏళ్ల ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బాసంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు మల్లారపు మహేందర్ బాసంపెల్లి వినోద్ మాజీ సర్పంచ్ రాచర్ల కొండయ్య నృతరి పోచయ్య కవంపల్లి బాపయ్య జల్లి రమేష్ లక్ష్మణ్ కొండయ్య అంజయ్య మనోహర్ బీసీ నాయకులు దేవరాజు కట్ల ప్రకాష్ ఓసి నాయకుడు వెంకట్రావు పాల్గొన్నారు

# తునికాకు సేకరణకు వెంటనే చర్యలు చేపట్టాలి

మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము ప్రజా గొంతుక మార్చి 19 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి




దమ్మపేట:సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము మాట్లాడుతూ.రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని,ముఖ్యంగా వేలం పాటలుకాని తునికాకు యూనిట్లను ప్రభుత్వమే ఆకు సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని,తునికాకు సేకరణ సీజన్ వచ్చినప్పటికీ ముఖ్యంగా మోడం నరికించే పనులు చేపట్టకపోవడం వలన ఆకు సేకరించడం కార్మికులకు సాధ్యం కాదని అన్నారు ప్రధానంగా ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులకు ఇతర పేదలకు ముఖ్యమైన ఆర్థిక వనరు తునికాకని దీని వలన వచ్చే ఆదాయంతోటే ఆ ప్రాంత ప్రజలు వారి కుటుంబాలలో శుభకార్యాలు పెళ్లిళ్లు ఫంక్షన్ లు ఇతర కార్యక్రమాలు ఆధారపడి ఉంటాయని అన్నారుఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి మోడేం కొట్టించే పనులను విస్తృతంగా చేపట్టాలని అన్నారు తద్వారా ఆదివాసీలకు,ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని,గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని,బీమా సౌకర్యం కల్పించాలని కల్లాల్లో మంచినీరు,వైద్య సౌకర్యం కల్పించాలని,కల్లాల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని,దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరుతూ గురువారం నాడు తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి తాసిల్దార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సంవత్సరం అనగా 2025 వేసవికాలంలో రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతంలో ఏ పని దొరకని సమయంలో తునికాకు సేకరణ పనులను చేపట్టడం ద్వారా ఆదివాసులకు,ఇతర పేదలకు ఉపాధిని కల్పించటానికి మంచి అవకాశం ఉన్నది.ఈ తునికాకు ఏజెన్సీ ప్రాంతంలో సహజమైన ఇటవీ ఆదాయ వనరు దీని కోసం ప్రభుత్వానికి ప్రత్యేకంగా పెట్టుబడి కూడా అవసరం ఉండదు.గునికాకు యూనిటీలను వేలం పాటలు నిర్వహించి గాని,ప్రభుత్వం నిర్వహించడం ద్వారా గాని,మోడం నరికించే పనులు చేపడితే ఉత్పత్తి విస్తృతంగా వస్తుంది.ఆకు వేపుగా పెరుగుతుంది.ఈ విధంగా ఉత్పత్తి అయిన ఆకును సకాలంలో సేకరించుటకు ప్రభుత్వం పూనుకుంటే ప్రజలకు వేతినిండా పని లభిస్తుంది.ఆదాయం వస్తుంది.ప్రజా ప్రభుత్వాలుగా చెప్పుకునే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఈ కృషి చేయాలని సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తున్నది.ప్రభుత్వానికి ఈ పని భారమైనది కాదు.ఈ పనులు చేయడం ద్వారా ఏజెన్సీలో లక్షలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా,బయట ప్రాంతాల్లో ఉన్న బీడీ వర్కర్స్ కూడా లక్షలాది మందికి ఉపాధిని కలుగుతుంది.అదే విధంగా ఈ ప్రాంత ఓనరులను వినియోగించుకొని ఈ ప్రాంతంలోనే ప్రభుత్వమే స్వయంగా బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చు.దాని అనుబంధంగా విలువ గోదాములు కూడా ఏర్పాటు చేయవచ్చు ఇందులో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుంది.కనుక ఈ వైపున కూడా ప్రభుత్వం ఆలోచించాలి.ఇలా అలోచించదని ఫలితంగా ఆటని వనరులు బయట ప్రాంతాలకు వెళ్ళిపోతున్నాయి.నిదుర్యోగం పెరిగిపోతున్నది. ఇది ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ప్రభుత్వానికి నష్టకరమైన విషయం ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో పందూరి వీరబాబు, కాక వెంకటేష్,తెల్లం నాగేష్,తెల్లం చిన్ని రావు సోయం నాగేష్ జల్లి చెన్నారావు కాక రాజు సున్నం వెంకటేష్ సీత సున్నం నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మౌనము ముద్రలు..

ప్రజా గోంతుక న్యూస్ గుర్రంపోడు..

నిదురించిన మౌనమా
నీవు తలిచినా నిర్ణయాలు
వెలిబుచ్చే సమయం
ఆసన్నమైన అంతరార్థం
పరిశీలనలు ప్రయోగించాలి
ప్రతిస్పందించాలి
మార్పుల చేర్పుల బాగోతాలు
బహిర్గతం కావాలి
నేర్పరి నిర్ణయాలు
సంధించి సంయమనం
సొమ్మసిల్ల కూడదు
మెరుగుపరుచుకున్న
మేలైన నిలయాల గుమ్మాలు
ప్రతిష్టించాలి ప్రతిబింబించాలి
సొగసైన సుందరమైన
గూడుకు విలువలతో
జతకూడిన విలువైన
భావజాలాల భాష్యం
ఆవరణలు ఆవరించాలి
స్థిరమైన సుస్థిరమైన
గోడల గూడు వుదంతం
గుమి కూడిన ఆశయాల
అంతిమ వర్ణాలు అల్లుకోవాలి
స్తంభించని సాహసాల
సరైన అడుగుల
గుర్తుల మోతలు
గచ్చుల ఆవర్తనాలు
గది గదికి గమనియాలి
శ్రేష్టమైన గాలుల
మూలపు మర్రిచెట్టుల
నీడలు మురిసిపోవాలి!!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ



# ఎమ్మెల్యే ఆరోగ్యంతో తిరిగి ప్రజల్లోకి రావాలని చర్చిలో ప్రార్థనలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలియడంతో అభిమానులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు చింతల రాజగోపాల్ అన్నారు.బుధవారం అచ్చంపేటలో ఉన్న శాలం ఎంబి చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భరత్ కుమార్,కాంగ్రెస్ సేవాదళ్ తాలూకా అధ్యక్షులు దేశపోగు జగదీశ్వర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోలుమూరి రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జగదీష్, సాయిలు,చర్చి చైర్మన్ జేమ్స్ పాస్టర్ పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. బుధవారం ఆమె పలు ఆలయాల్లో,చర్చిల్లో,మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

బడ్జెట్ కేటాయింపుల్లో విద్యా రంగం పై చిన్న చూపు   ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:




విద్యారంగాన్ని పూర్తిస్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని బడ్జెట్ కేటాయింపుల్లో మొక్కుబడిగా నిధులను కేటాయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక 60 ఫీట్ రోడ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగంపై విద్యార్థులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తుందన్నారు. నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్య తారతమ్య భేదాలు లేకుండా అందరికీ అందినప్పుడే దేశం ప్రగతి బాటలో నిలుస్తుందన్నారు. కానీ పాలకులకు విద్యారంగాన్ని బలోపేతం చేయాలనే చిత్తశుద్ధి లోపించింది అన్నారు. పాలకులు మారిన పరిపాలన విధానం మారడం లేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల కాలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలు, అద్దె భవనాల్లో నడుస్తున్నాయని పక్కా భవనాలను నిర్మించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి అన్నారు.విద్యార్థుల కు సరిపడ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో , యూనివర్సిటీలలో ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్లను నియామకంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తుంది అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొఠారి కమిషన్ చెప్పినట్లుగా దేశ జిడిపిలో ఆరు శాతం కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించడంలో కేంద్ర,రాష్ట్ర, ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి అన్నారు. నేడు ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కేవలం 7.57% నిధులు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యారంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్, సంతోష్ అరుణ్ నాని అజయ్, వేణు మధు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట ఫలితమే వర్గీకరణ చట్టం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్




మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం ద్వారానే ఎస్సీ వర్గీకరణ చట్టం రావడం జరిగిందని చౌటుప్పల మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ పాల్గొని మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల ఉద్యమ పోరాట ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టం అమలైందని మందకృష్ణ మాదిగ మాదిగ జాతిలో పుట్టడం మాదిగ జాతి చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు.మాదిగ జాతికి అభినవ అంబేద్కర్ గా మందకృష్ణ మాదిగను అభివర్ణిస్తున్నామని ఆయన అన్నారు.ఒక్కడిగా ఉద్యమాన్ని మొదలుపెట్టి 30 ఏళ్లుగా దేశం మొత్తం తిరిగి జాతిని చైతన్యం చేస్తూ అన్ని పార్టీల మద్దతును కూడగట్టి దేశ ప్రధానిని ఒప్పించిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు దాని నాయకత్వం వహించిన మందకృష్ణ మాదిగ కు ఉందని ఆయన అన్నారు.మాదిగ జాతి కలను సాకారం చేసిన మందకృష్ణన్న ప్రతి మాదిగల గుండెల్లో ఉంటాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ కుమార్ సీనియర్ నాయకులు బోయ దేవేందర్ మాజీ సర్పంచులు ఊదరి నరసింహ ఆల్మాస్ పేట కిష్టయ్య గుడ్డేటి యాదయ్య ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్ పస్తం గంగ రాములు, చింతల సాయిలు దొనకొండ కృష్ణ ఊదరి నరసింహ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్రశంకర్ కార్యదర్శి బొందు గణేష్ మున్సిపాలిటీ పట్టణ నాయకులు బోదుల లింగస్వామి ఊదరి శ్రీనివాస్ బోయ సంపత్ తూర్పుంటి వంశీ బోయ అరవింద్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్షుచి ఆమె జీవితం స్ఫూర్తిదాయకం

..ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్: నల్లగొండ జిల్లా: మార్చి:19




వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం మహిళా ఉద్యమానికి దిక్షుచి స్ఫూర్తిదాయకమని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. బుధవారంఎం దొడ్డి కొమురయ్య భావనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ తరానికి ఆమెఒక స్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అని అన్నారు. తుపాకీ పట్టి నిజాం గడగడ లాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్లు అబలలు కాదు సబలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు. దేశంలో బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజమని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. నేటి యువత కు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణలో మొట్టమొదటగా తుపాకీ పట్టిన మహిళాగా మల్లు స్వరాజ్యం కీర్తి ఘటించారని అన్నారు. మల్లు స్వరాజ్యమును పట్టిస్తే 10000 బహుమతి ఇస్తానని ఆనాడు నైజాం ప్రకటించడం అంటే ఆమె ఎంత గొప్పగా పోరాడారో అర్థం అవుతుందన్నారు. మహిళ ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచిగా దిగిచారని అన్నారు. తన జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన మహా నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ పోరాటం జరిగితే అక్కడ మల్లు స్వరాజ్యం ప్రత్యక్షమయ్యే వారిని పూర్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేక ఉద్యమంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర మరోలిందన్నారు. మహిళలకు సంపూర్ణ స్వరాజ్యంరావాలని ఆమె నిరంతరం తపించేవారని ఆ దిశగా అనేక ఉద్యమాలు నిర్వహించాలని గుర్తు చేశారు.చట్ట సభలకు వన్నెతెచ్చిన మహానేత మల్లు స్వరాజ్యం అన్నారు. శాసనసభలో ప్రజా సమస్యలను ప్రస్తావిస్తే అధికార పార్టీ నాయకులు హడలిపోయే వారన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధిలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించాలని అన్నారు. మహిళ అయినప్పటికీ పురుషులతో ఏమాత్రం తీసుకొని విధంగా పని చేశారని అన్నారు. నిస్వార్ధంగా ఈ ప్రాంత ప్రజల మనసును దోచుకున్న నాయకురాలు మల్లు స్వరాజ్యం అన్నారు. నేడు దేశంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని ఎదుర్కొనేందుకు ప్రతి మహిళ మల్లు స్వరాజ్యం కావాలని పిలుపునిచ్చారు. స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహా శక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని అన్నారు. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతాంగ సమస్యలను పరిష్కరించిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందని ఆ పోరాటాలు ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్రము కమిటీ సభ్యురాలు కొండా అనురాధ జిల్లా ఆఫీస్ బేరర్స్ భూతం అరుణ కుమారి తుమ్మల పద్మ జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణిమేకల వరుణ నాగలక్ష్మిస్వర్ణ మమతా వెనటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ ఆమోదం

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి పాలాభిషేకం ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి వరంగల్ జిల్లా ఇన్చార్జి,రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ

–ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ మాదిగ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):




స్థానిక వరంగల్ జిల్లా కేంద్రం జిడబ్ల్యుఎంసి ప్రాంగణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు మాదిగ ఉద్యోగుల సమైక్య (ఎం ఈ ఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమం ఎం ఈ ఎఫ్ వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లె ఉదయ మాదిగ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా ఇన్చార్జి రాష్ట్ర నేత బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సుదీర్ఘ కాలం మడమ తిప్పకుండా రాజీలేని పోరాటం చేయడం వలన నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని బిర్రు మహేందర్ మాదిగ అన్నారు.మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేసుకొని టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది.మంద కృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ పోరాటం లేదని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పొందడం ద్వారా 70 ఏళ్ల మాదిగల కల నెరవేరిందని అన్నారు డా.అంబేద్కర్ దళితులకు రిజర్వేషన్లు అందిస్తే మంద కృష్ణ మాదిగ ఆ రిజర్వేషన్లను దళితుల్లోని అన్ని కులాలకు అందిస్తున్నారని అన్నారు.న్యాయమైన లక్ష్యం కోసం పోరాటం బలంగా చేస్తే ఏనాటికైనా విజయం వరిస్తుందని ఎమ్మార్పీఎస్ ఉద్యమం రుజువు చేస్తుందని అన్నారు.మాదిగ అమరుల త్యాగాలు ఉద్యమం లక్ష్యం వైపు సాగేలా నడిపించాయని,అమరులకు జోహార్లు తెలిపారు ఎస్సీ వర్గీకరణ కోసం సహకరించిన అన్ని పార్టీలకు,సంఘాలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో...ఎం ఎస్ పి రాష్ట్ర నేతలు కందికట్ల విజయ్ మాదిగ,తడుగుల విజయ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాతాల్లా రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలీ సుధాకర్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వరంగల్ మండల ఇన్చార్జి ఇసంపెల్లి రాజు మాదిగ,మున్సిపాలిటీ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షులు బోట్ల రమేష్ మాదిగ సీనియర్ నాయకులు,రాజారపు భాస్కర్ మాదిగ,విల్సన్ మాదిగ,మంద సుమలత మాదిగ,చుక్క మహేందర్ మాదిగ,కట్ల రాము మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యశాల లను తనిఖీ చేసిన జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సృజన.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 19:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో గల శ్రీ సాయి నర్సింగ్ హోమ్ ప్రైవేట్ ఆసుపత్రిని డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సృజన సందర్శించి తనిఖీ నిర్వహించారు.మిగతా రెండు ప్రైవేట్ వైద్యశాలలను తనిఖీ చేద్దామని వెళ్లగా వైద్యశాలలు మూసివేసి ఉన్నాయి.. శివంపేట్ లో గల పి హెచ్ సి కేంద్రాన్ని సందర్శించి టిబి రోగులకు పోషణ కిట్స్ అందజేశారు. పి హెచ్ సి లో వైద్య సేవలు నిర్వహిస్తున్న డాక్టర్ సాయి సౌమ్యను ఆసుపత్రి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆమె అన్నారు.




# బడ్జెట్లో చేనేత రంగమునకు 1000 కోట్లు కేటాయించాలి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




ఎన్ హెచ్ డి సి వర్క్ షెడ్ ఆవరణంలో సంఘ 49 వ వార్షిక 63వ సాధారణ మహాసభ సంఘం పర్సన్ ఇంచార్జ్ కందగట్ల బిక్షపతి అధ్యక్షతన సమావేశము జరిగినది. సంఘము 2023 24 సంవత్సరమునకు ఆడిట్ బ్యాలెన్స్ షీట్ సంఘ మేనేజర్ ఆర్ శ్రీరాములు చదివి వినిపించగా సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.2024- 25 సంవత్సరము సంఘ జమ ఖర్చులు మరియు వ్యాపార లాభనష్టాల నివేదికను కూడా చదివి వినిపించారు.అదేవిధంగా సంఘ 2025 -26 సంవత్సరము అంచనా బడ్జెట్ను కూడా ఆమోదించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా సభ ప్రారంభకులుగా చిక్క నరసింహ మాజీ ఎంపీపీ మాజీ అధ్యక్షులు బడుగు మాణిక్యం గుర్రం రవీందర్ గోశిక చక్రపాణి జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహ మార్కండేయ దేవస్థానం అధ్యక్షులు గోశిక నరసింహ విచ్చేశారు.సంఘ పాలకవర్గం బడుగు అంజయ్య గోశిక అంజయ్య పాల్గొన్నార. సభను ఉద్దేశించి చిక్క నరసింహ మాట్లాడుతూ సంఘ సభ్యులు ప్రస్తుతం మార్కెట్కు అనుగుణంగా నాణ్యతతో వస్త్రాలను ఉత్పత్తి చేయాలని బడ్జెట్లో చేనేత రంగమునకు 1000 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చేనేత సంఘాల బలోపేతమునకు వెంటనే ప్రభుత్వం సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కోరారు ప్రభుత్వం సంఘాలలో నిలువ ఉన్న వస్త్రములను కొనుగోలు చేసి పేమెంట్ ఇప్పించాలని కోరారు. సంఘ సిబ్బంది గోషిక ప్రభాకర్ ధనంజయ వాసుదేవు శ్రీరాములు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు స్వరాజ్యం3వ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:19



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడులోబుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొరలకు భూస్వాములకు పెత్తందారులకు రజాకారులకు వ్యతిరేకంగా గ్రామాలలో సంఘాలను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యం చేసి అతి చిన్న వయస్సు లోనే భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత అని వారు కొనియాడారు. నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ స్థాయిలో కీర్తించబడిందని, ఆ పోరాటంలో 4,000 మంది అమరులు అయ్యారని, 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయబడిందని వారు తెలిపారు. స్వరాజ్యం గారు చూపిన పోరాటపటిమ, దోపిడీ వర్గాల పైన, ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన సామాన్య ప్రజలు యువకులు విద్యార్థులు సంగటితమై పోరాటాలకు సిద్ధం కావాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, కొంచెం శేఖర్, వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు

మండలం లో రెండు పరీక్ష కేంద్రాలు

ప్రజా గొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండలం లో మార్చి 21 నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి సి రాంచంద్రర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసాము.చౌడాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల -99,మరికల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 165 విద్యార్థులు.ఈ కేంద్రంలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు 152, తెలుగు మీడియం విద్యార్థులు 112 మంది ఉన్నారు.రెండు పరీక్ష కేంద్రాలు కలిపి మొత్తం 264 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు అని అన్నారు.విద్యార్థుల ప్రశాంతమైన వాతావరణంలో తమ యొక్క పరీక్షలను రాయాలని అన్నారు. పరీక్షలు చాలా పకడ్బందీగా ఎలాంటి కాఫీరైటింగ్ కి ఆస్కారం లేకుండా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు.

# రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలి.

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు.

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్




రేషన్ కార్డులను తక్షణమే మంజూరు చేయాలని, లేనియెడల రాజీవ్ యువ వికాసంకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 15 నెలలు గడుస్తుందని, అయినప్పటికీ రేషన్ కార్డులు మంజూరు విషయంలో ఇప్పటికీ జాప్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కారణంగా మార్చి 8న రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని చెప్పి రెండు వారాలు కావాస్తున్నా రేషన్ కార్డులు వస్తే లేదన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఆదిలోనే హంసపాదులా మారిందని విమర్శించారు. యువకులు, నిరుద్యోగులు పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారని, రాజీవ్ యువ వికాస పథకం ఓ వరంలా, రేషన్ కార్డు లేకపోవడం, రేషన్ కార్డులో పేరు లేకపోవడంతో శాపంలా మారిందని అన్నారు. ఇప్పటికైనా రేషన్ కార్డులను మంజూరు చేసి యువ కుటుంబాలను పథకాలకు దగ్గర చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు ఆకెన పవన్, నాయకులు ఏనుగు రవికుమార్, కొంగర భాస్కరరావు, గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు కలను సాకారం చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యూసెట్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ మరియు ఇతర నాయకులు మాట్లాడుతూ, బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ చేసిన కామారెడ్డి డిక్లరేషన్ కట్టుబడి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీ కులగణన బీసీలకు రావాల్సిన ప్రయోజనాలపై 1950లో వేసిన కాకా కాలేల్కర్ కమిషన్ నుండి బీపీ మండల్ కమిషన్ వరకు, బీసీలకు చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ల వాటాను తేల్చాలని సిఫార్సు చేసినప్పటికీ, ఏ ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోషణీయమని వ్యాఖ్యానించారు. రాజ్యాధికారం కోసం బీసీలు ఎన్నో వేదికల ద్వారా నిర్విరామంగా పోరాటాలు చేస్తూనే ఉన్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి నిర్ణయించుకొని, అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షణీయమని ప్రతిపాదించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో చట్టబద్ధం చేస్తూ తీర్మానం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాలని మరియు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకత్వం కూడా బిల్లు ఆమోదం విషయంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తేవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసే విధంగా ప్రయత్నించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు కటికే కృష్ణజి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచర్ల యాదయ్య, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా భరత్, రంగారెడ్డి జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షులు మంగ అశోక్, పద్మ కృష్ణయ్య ఇతర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:మానపాటి ప్రదీప్ కుమార్ (బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)- క్యూసెట్ శ్రీనివాస్ (రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు) కటికే కృష్ణజి (కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు) ఏవీఎం శ్రీధర్ వర్మ (రంగారెడ్డి జిల్లా యువత యువభాగం అధ్యక్షులు) కొడిచర్ల యాదయ్య (జిల్లా ప్రధాన కార్యదర్శి) చల్లా భరత్ (జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి) మంగ అశోక్(రంగారెడ్డి జిల్లా యువత విభాగం ఉపాధ్యక్షులు) పద్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా బీసీల హక్కుల కోసం పోరాటం మరియు రాజకీయ స్పృహను పెంచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి.

జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసి నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్ లతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకం కింద బీసీ నిరుద్యోగులను స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ %ప్త్తీజూం:÷÷/స్త్రశీవివిఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని , మరిన్ని వివరాలకు సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు గల బిసి అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాలల అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు వర్గీకరణ కుట్ర.తోటమల్లరమణమూర్తి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఏకసభ్య కమిషన్ కాదది..ఏకపక్ష కమిషన్ ప్రభుత్వం, ప్రతిపక్షాలు, రాజకీయ పార్టీలు మాలలపై కక్ష కట్టాయి... - మాలలు ప్రత్యక్ష,న్యాయ పోరాటాలకు సిద్ధం కావాలి జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.తోటమల్ల రమణమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,ఎస్సీ వర్గీకరణ చేయడానికి నియమించిన ఏకసభ్య కమిషన్, ఏకసభ్య కమిషన్ కాదని, ఏకపక్ష కమిషన్ అని,మాలల అస్తిత్వాన్ని దెబ్బతీయడానికే ప్రభుత్వం, ప్రతిపక్షాలు, అన్ని రాజకీయ పార్టీలు కుట్రపన్ని ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగానికి విరుద్ధంగా చేశాయని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆరోపించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేస్తూ ఆమోదించడాన్ని నిరసిస్తూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్ రావు నాయకత్వంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాయకులు నల్ల రిబ్బన్లు ధరించి సుమారు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు,జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాలలో చేయని ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్సాహంతో మంగళవారం అసెంబ్లీలో చట్టబద్ధత చేస్తూ ఆమోదించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను వెంటనే ఉపసంహరించుకొని 2011 కులగణన సర్వే ఆధారం కాకుండా 2024 వరకు కొత్తగా పెరిగిన జనాభాను దృష్టిలో ఉంచుకొని ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ పై ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఏకపక్ష కమిషన్ గా మారిందని విమర్శించారు.వర్గీకరణ చేయడం,మాలల్ని అణిసివేయడమే లక్ష్యంగా పాలకులు, పార్టీలు ఒకటయ్యాయని, వర్గీకరణ చేయడంలో శాస్త్రీయత లేదని, శాస్త్రీయత ఉంటే కమిషన్ రిపోర్టును బయటపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మనువాదాన్ని మళ్లీ తెరపైకి తేవడానికి వర్గీకరణ బిల్లు తెచ్చారని విమర్శించారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుపై పోరాడడానికి మాలలు ప్రత్యక్ష, న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి మద్దెటి జయ, నాయకులు జెట్టి మోహన్, కేదం రాము,సల్లం శంకర్, భయాని ఈశ్వరయ్య, పండుగ రాజేశ్వరరావు, పురుషోత్తం, గాదం రాజేందర్, జెట్టి శరత్, వెంకటరత్నం, భరద్వాజ్, టైసన్ శ్రీనివాస్, కనికంట శ్యామ్ కుమార్, గుర్రం లక్ష్మయ్య, బట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:



బుధవారం రోజున చౌడాపూర్ మండలం కేంద్రానికి చెందిన వీరాపూర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి చంద్రకాంత్ కుమారుడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము,సీనియర్ నాయకులు సంటి యాదయ్య,భోగం యాదయ్య,రాజు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లో వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ సూచన మేరకు సాయిలక్ష్మి శ్రీనివాస్ సహకారంతో రాజమాత ఫౌండేషన్ సౌజన్యంతో బచ్చన్నపేట మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి (ప్యాడ్,నాలుగు పెన్నులు ,పెన్సిల్,ఎరేసర్, స్కేల్ ,జామెట్రీ బాక్స్) బచ్చన్నపెట మోడల్ స్కూల్ మరియు బచ్చాన్నపేట హై స్కూల్ ,కట్కూర్, కోడ్వటూర్,కేసిరెడ్డిపల్లి, నారాయణపూర్, ఇటికలపల్లి,కొన్నే, సల్వాపూర్, కస్తూరిబా స్కూల్, అన్ని హై స్కూల్ లలో అందివ్వడం జరిగింది . ఈకార్యక్రమంలో వాస్విక్ ఫౌండేషన్ వైస్ ఛైర్మెన్ నూకల భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు అందరు





పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణత సాధించాలని తెలుపుతూ మీరు చదువుతున్న స్కూల్ కి, మీ తల్లితండ్రులకు ఉపాధ్యాయులకి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటూ మీరందరు భావిభారత పౌరులు మీ భవిష్యత్తు భగుండాలని ఆకాంక్షిస్తూ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు, ఎంఈఓ ఇర్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పరీక్ష సామాగ్రి అందిస్తున్న వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి మండల విద్యాశాఖ కమిటీ పక్షాన ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు అదేవిధంగా కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భారతి దేవి , ఏస్ ఐ హమీద్ రాజమాత ఫౌండేషన్ ఛైర్మెన్ ఉదయ్ రెడ్డి,మనోజ్ రెడ్డి,ప్రతిక్ ఫౌండేషన్ సభ్యులు రాజేష్, సంతోష్ రెడ్డి, కిరణ్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ మెంబర్ భూపాల్ భూపాల్ రెడ్డి , బోన కొల్లూరు ప్రధానోపాధ్యాయులు శడగొండ నరసింహ రెడ్డి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి 25% రాయితీని పొందగలరు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హాలియా: మార్చి: 19హాలియా మున్సిపల్ కమిషనర్ యం రామదుర్గారెడ్డి మాట్లాడుతూ, 2020లో రూ.1000 చెల్లించి ఎల్ఆర్ఎస్ కోసం నమోదు చేసుకున్న ప్లాట్ల యజమానులకు తెలంగాణ ప్రభుత్వం 25% రాయితీ కల్పించినట్లు తెలిపారు అనుమతి లేని లే అవుట్లలో ఖాళీ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసుకునేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ రాయితీ ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది, కావున ప్లాట్ల యజమానులు వీలైనంత త్వరగా తమ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా



అనుముల గ్రామానికి చెందిన మిట్టపల్లి శ్రవణ్ కుమార్ తన ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించి 25% రాయితీని పొందిన ప్రొసీడింగ్స్ కమిషనర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందిఅదేవిధంగా హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అలాగే తమ ఆస్తి పన్ను ప్రాపర్టీ టాక్స్ నీటి ఛార్జీలు నల్లా పన్ను మరియు వ్యాపార అనుమతి రుసుములను ఈ నెలాఖరులోగా చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవడంతో పాటు మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు

# ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్// బోనకల్ ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల కేంద్రంలోని తెల్లాకుల శ్రీనివాసరావు ఇంటి వద్ద వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, తెల్లాకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ నైజాం నవాబ్ కి రజాకార్లకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరవనిత అని, ఆమె పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాలను పేదలకు



పంచారని, ఆమె తుంగతుర్తి ఎమ్మెల్యేగా పేదప్రజలకు, బడుగు బలహీన వర్గాల వారికి విశిష్ట సేవలు అందించారని అలాగే పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలుగా పనిచేశారని, మల్లు స్వరాజ్యం కుటుంబం మొత్తం సిపిఎం ఆర్గనైజేషన్ లో పనిచేస్తున్నారని, ఆమె పెద్ద కుమారుడు గౌతమ్ రెడ్డి మిర్యాలగూడ పట్టణ కార్యదర్శిగా ఉన్నారని రెండవ కుమారుడు సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా, అలాగే ఆమె కోడలు మల్లు లక్ష్మి తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘం కార్యదర్శిగా ఉన్నారని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో బోనకల్ గ్రామ సిపిఎం పార్టీ కార్యదర్శి ఉప్పర శ్రీను, తెల్లాకుల రజని, గంగుల వెంకటేశ్వర్లు, చెన్నా లక్ష్యాద్రి, ఎస్ కె సిలార్ ,మారుతి భూలక్ష్మి, బొబ్బిళ్ళ శేషగిరి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం గారి ద్వితీయ వర్ధంతి బుధవారం రోజున కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో భారత



కమ్యూనిస్టు పార్టీ చౌటుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం జిల్లా నాయకులు బూరుగు కృష్ణారెడ్డి వీరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు మీరు పాల్గొని మాట్లాడుతూ పెట్టు చాకెన్ని రద్దు చేయాలని దున్నేవానికి భూమి కావాలని నైజాం నవాబులు గద్దిదించాలని నినాదాలతో సాగిన మహోత్సవ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపారు ఈ పోరాటం ఫలితంగా నే తెలంగాణలో 4వేల మంది వీర మరణం పొందారు 300 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయి 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారు ఆమె త్యాగం మరువలేని అన్నారు నేటి యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎండి పాషా లాగే కిష్టయ్య పల్లె మధుకృష్ణ మండల నాయకులు కడక మోహన్ పుట్ట శ్రీను కొండ శ్రీశైలం శీర? సంజీవరెడ్డి అలివేలు చప్పిడి రాఘవరెడ్డి భక్తుల దాసు బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పొలాలకు నీటిని అందించండి..

ప్రజా గొంతుక / బచ్చన్నపేట మండలంనాగిరెడ్డిపల్లె వీరన్నపేట నుంచి వెళ్లే కెనాల్ పక్కకు గల రైతుల పొలాలు పొట్ట దశలో ఎండిపోతున్నాయని నీటిని విడుదల చేయాలనిజనగామ లో నీటిపారుదల శాఖ ఈ ఈ ని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి కలసి



వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి రెండు మూడు రోజులలో పంపింగ్ చేసేటట్టు ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. బొమ్మకూరు డ్యామ్ లో పంపింగ్ చేయడానికి తగినంత మోతాదులో నీరు లేకపోవడం వల్ల తపస్ పల్లికి పంపిణీ చేయలేకపోతున్నామని తెలియజేశారు.బొమ్మకూరు నుంచి గానుగుపాడు వెళ్లే కెనాల్ గేటు తెరవడం వల్ల స్టోరేజ్ తగ్గిందని, అక్కడి గేట్ వాల్ పూర్తిగా ఆఫ్ చేశామనితెలియజేశారు.మూడు రోజులు చూసి మీరు పైప్ లైన్ మోటార్స్ ఆన్ చేయకపోతే వీరన్న పేట, చుంచనకోట, నాగిరెడ్డిపల్లె రైతులు అందరం కలిసి ధర్నాకి దిగాల్సి వస్తుందని రైతులు, బిఆర్ఎస్ నాయకులు శశిధర్ రెడ్డి తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయ ఫలితమే

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంస్వాతంత్రం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ దళితుల కోసం దళితుల అభ్యున్నతి కోసం దళితుల సామాజిక న్యాయం కోసం పనిచేస్తుంది అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం 1955లో తీసుకువచ్చిన సివిల్ రైట్స్ యాక్ట్,భూ సంస్కరణల చట్టం,భూ సీలింగ్ చట్టం,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం-1989,మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం,తెలంగాణ రాష్ట్ర



ఏర్పాటు లాంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలతో పాటు నేడు ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు ఏకగ్రీవ ఆమోదం పొందడం అనేది చరిత్రలో నిలిచిపోయే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని తెలిపారు.సిఏం రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన రోజునే ఎస్సీ వర్గీకరణ కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆనాడే ఎస్సీ వర్గీకరణ కోసం కార్యాచరణ ప్రకటించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి నిబద్ధత మరియు కమిట్మెంట్తోనే నిన్నటి రోజున ఎస్సీ వర్గీకరణ,హేతుబద్ధీకరణ బిల్లు-2025 రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం పొందడం జరిగిందని తెలిపారు.ఎస్సీ వర్గీకరణ బిల్లుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రివర్గానికి ఎమ్మెల్యేలకు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ , జనగాం డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి లకుప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నర్సాపూర్ లో ఇఫ్తార్ విందు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 19:మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మైనారిటీ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్ లో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన ముస్లిం సోదరులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యల హాజరుకావాలని జిల్లా జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ పత్రికా ప్రకటనలో తెలియజేయడం జరిగింది.



# సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం చరిత్రాత్మకం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన తెలంగాణ సియం రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం.సోమవారం



అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి, ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి,అభివృద్ధి ప్రదాత జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలన అంటేనే ఇది ప్రజాపాలనని నిరూపించుకుందని అన్నారు. చెప్పిన విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేదవారికి చేరే విధంగా కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. పేదవాడి ఇంటి కలను ఇందిరమ్మ ఇండ్లతో నెరవేర్చబోతుందని తెలియజేశారు. ఇంకా రానున్న రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి, పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది అని తెలియజేశారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే మార్పు

# మార్పు అంటేనే కాంగ్రెస్ పార్టీ

### ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా సంబరాలు జరుపుకుంటున్న సమయం ఇది...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబీసీ ,ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించడంతో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు కూడా సంబరాలు జరుపుకుంటున్న సమయం ఇతని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈరోజు బీసీ ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన విధంగా ఒక్కొక్క హామీ నెరవేర్చుకుంటూ రానున్న రోజుల్లో ఇంకా ఎన్నెన్నో సంక్షేమ పథకాలు అమలు చేయనున్నదని తెలియజేశారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో జనగమ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు అమలు

## సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు

## కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన సియం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిరుద్యోగ యువతని విస్మరించిది. కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం



నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి కి, ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విడుదల చేసిన ఎన్నికల మేనిపెస్టో లో ఎవయితే అంశాలు ప్రస్తావించరో అవే అంశాలని ఒక్కొక్కటి గా వాటి అమలు కి కృషిచేస్తున్న తీరు ప్రశంసనీయం అని, భవిష్యత్తు లో రేవంత్ రెడ్డి నాయకత్వం లో అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని అన్నారు.అభివృద్ధి ప్రదాత జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి లనాయకత్వంలో బచ్చన్నపేట మండల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

# ఎలాంటి భయాలు లేకుండా నిర్భయంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి

## ఒత్తిడి నీ అధిగామించి పరీక్షలకు సిద్ధం కావాలి

## - పెద్దపల్లి డీసీపీ కరుణాకర్

ప్రజా గొంతుక పెద్దపెల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశంపోలీసులు-మీకోసం లో భాగంగా ఓదెల మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు, ప్యాడ్స్, పెన్స్ పంపిణి కార్యక్రమం ను పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ ఓదెల పాఠశాలలో బుధవారం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెద్దపల్లి డీసీపీ పి, కరుణాకర్, ఎసిపి గజ్జి, కృష్ణ హాజరై విద్యార్థులకు పరీక్ష సామగ్రి పరీక్ష ప్యాడ్స్, కంపాస్ బాక్స్, పెన్స్ ను అందజేశారు,ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ.. పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది విద్యార్థులలో ఆందోళన ఉంటుందని భయం ఆందోళన 0విడి ఆత్మవిశ్వాసం ఉంటే అంతిమ విజయం మీ సొంతం అని అన్నారు, విద్యార్థులు నిర్భయంగా ఎలాంటి భయాలకు, ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు రాయాలని ఒత్తిడిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు. దాదాపుగా ప్రజలందరూ వ్యవసాయం మీద ఆధారపడిన కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులే ఉంటారు, వారందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తారు కాబట్టి వారికి సహకారంగా పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేసి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. పదవ తరగతి అనేది జీవితంలో ఒక మొదటి మెట్టుగా భావించి చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని పేర్కొన్నారు. ఓదల మండలానికి చెందినకనగర్తి, ఓదెల, పోత్కపల్లి యువతకి వాలీబాల్ కిట్స్ అందజేశారు, డిసిపి, ఏసిపి పోలీసు అధికారులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ, సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి, పోత్కపల్లి ఎస్సై ధీకొండ రమేష్, సిబ్బంది, వై రమేష్ ఎంఈఓ,హరి ప్రసాద్ జిహెచ్ఎంఈఓ జి,అంజన్ కుమార్, అనిత సైకియాట్రిస్ట్, లక్ష్మీనారాయణ ఇన్చార్జ్ హెచ్ఎం జెడ్ పి హెచ్ ఎస్ ఓదెల, బి సాంబయ్య జిహెచ్ఎంపిహెచ్ఎస్ పోత్కపల్లి, ఎన్ ఏసుదాసు జిహెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ కొలనూరు, వై రమేష్ జిహెచ్ఎం జడ్పిహెచ్ఎస్ కనగర్తి, ఈ జె సర్వోత్తమ్ రెడ్డి ఇన్చార్జి హెచ్ఎం జడ్.పి.హెచ్.ఎస్ గుంపుల, జి శ్రీనివాస్ ప్రిన్సిపల్ మోడల్ స్కూల్, కే జ్యోతి కేజీబీవీ స్కూల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





